ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 24, మార్చి 2023 16 పేజీలు



దీక్షా దక్షతకు ప్రతీక..

# రంజాన్

మానవాళికి మార్గదర్శకం

పాప ప్రక్షాళనకు అవకాశం

దివ్యఖురాన్ అవతరించిన మాసం

ప్రారంభమైన రంజాన్ దీక్షలు





# నేనూ రైతు బిడ్డనే

బోనకల్, మార్చి 23, ప్రభాతవార్త : నేనూ రైతు బిడ్డనేనని, రైతుల కష్టాలు తనకు తెలుసునని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. అకాల వర్షాల వల్ల జరిగిన నష్టానికి చింతించకుండా ఇటువంటి కష్ట కాలంలో రైతులు ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని రావినూతల,గార్లపాడు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటలను ముఖ్యమంత్రి పరిశీలించారు. జరిగిన నష్టాన్ని బాధిత రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. రైతులు అధైర్యపడొద్దని ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, సింగరెడ్డి నిరంజన్‌రెడ్డిలతో కలిసి రావినూతలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మీడియా సమావేశం నిర్వహించారు.



మీ కష్టాలు నాకు తెలుసు

జరిగిన నష్టానికి చింతించొద్దు

కేంద్రం మనల్ని ఆదుకోదు

మన రైతులను మనమే కాపాడుకుందాం

ఎకరానికి రూ. 10వేలు సహాయం

పంట నష్టపోయిన రైతులకు సీఎం కేసీఆర్ భరోసా

వాస్తవానికి రైతులకు ఇచ్చే దాన్ని నష్టపరిహారం అనరని, సహాయ పునరావాస చర్యలంటారని సీఎం కేసీఆర్ తెలిపారు. రైతులకు అండగా ఉంటూ, అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. గాలీ, వాన వల్ల రాష్ట్రవ్యాప్తంగా 2లక్షల 22వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. మొక్కజొన్న 1,29,446, వరి 72,709, మామిడి 8,865, ఇతర పంటలు అన్ని కలిపి 17,238 ఎకరాల్లో నష్టం జరిగిందని తెలిపారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి రైతు సంక్షేమ పథకాలు తెలంగాణాలో అమలౌతున్నాయన్నారు. ఫలితంగా వ్యవసాయం ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుని రైతులు స్థిరపడే పరిస్థితికి వస్తున్నారని, అప్పుల నుంచి కూడా తేరుకుంటున్నారన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పే

2లో..






2లో..

# అంతా నా ఇష్టం

- భూమి ఉందా... రిజిస్ట్రేషన్ చేసుకో
- నిబంధనలతో పనేంటి...
- డబ్బులిచ్చుకో... నచ్చినట్టు చేసుకో...
- నిబంధనలు నీటి మీద రాతలే ఆయనను...
- ముడుపుల మయంగా మారిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం
- సర్వే నంబర్ 1174లో 19 ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్
- అశ్వారావుపేటలో కూడా అధికారి తీరు ఇంతే
- చెయ్యి తడిపితే చట్టం చుట్టమే...

## అనధికార వెంచర్లు.. అక్రమ రిజిస్ట్రేషన్లు

భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త: మన పూర్వీకులు చెప్పే సామెతలు ఆశామాషీ కాదండోయ్.. ఎందుకంటే ఎంతో ఆలోచించి... ముందు చూపుతో కొన్ని కొన్ని సామెతలు చెప్తారు... అవి ఖచ్చితంగా జరుగుతాయి. అవి అక్షర సత్యాలు కూడా. ఎందుకంటే వారు అనుభవ పూర్వకంగా చెప్పినవి కాబట్టి... అలాంటి సామెతల్లో ఒకదాన్ని మన కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ సార్ నిజం చేస్తున్నారని చెప్పక తప్పదు. ఎందుకంటే మంచికోసం మనోళ్లు చెప్తే... దాన్ని తనకు అనుకూలంగా మలచుకొని కాసుల పంటను కోస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

మనోళ్లు చెప్పింది... 'దీపం ఉన్నప్పుడే... ఇల్లు చక్కదిద్దుకో...” అయితే సదరు అధికారి



2లో...

## జనచైతన్య యాత్రకు పువ్వాడ సంఘీభావం

జనచైతన్య యాత్రకు పువ్వాడ సంఘీభావం

సమాజానికి కమ్యూనిస్టులు అవసరం

సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలం :తమ్మినేని



2లో...

## నా పయనం పొంగులేటితోనే...

-25న పొంగులేటి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

-పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేశా ..

-నాయకుడే మాట తప్పితే .. ప్రజల ఆగ్రహానికి బలయ్యేది మేమే ..

-బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.తెల్లం వెంకట్రావు

# నేనూ రైతు బిడ్డనే

మూర్ఖులు ఇప్పటికీ చాలా మంది ఉన్నారన్నారు. ఈ మాటలు చెప్పే వాళ్ళల్లో ఆర్థిక వేత్తలు కూడా ఉన్నారని, కానీ మేం గర్వంగా చెబుతున్నామన్నారు. ఇవాళ తెలంగాణ భారతదేశంలోనే నెంబర్‌వన్‌గా ఉందన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కంటే కూడా అత్యధికంగా తలసరి ఆదాయం రూ. 3,05,000లతో మన రాష్ట్రం ఉందన్నారు. జీఎస్‌డీపీ పెరిగితే తలసరి ఆదాయం పెరుగుతుందని జీఎస్‌డీపీ పెరుగుదలలో వ్యవసాయం పాత్రే అధికంగా ఉందన్నారు. కొన్ని సందర్భాల్లో ఈ వాటా 21శాతం ఉండగా, సరాసరి 16శాతం వరకు ఉందని సీఎం తెలిపారు. అద్భుతమైన వ్యవసాయ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందిందని, ఇది మనకు చాలా గర్వకారణమని తెలిపారు. రైతులు నిరాశకు గురికావద్దని, ప్రభుత్వం అండదండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకా అద్భుతమైన వ్యవసాయ రాష్ట్రంగా రూపుదాల్చాలని చెప్పారు. ఈ దేశంలో ఓ పాలసీ లేదని, ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే బీమాలే ఉన్నాయి తప్ప, రైతులకు లాభం చేసే బీమాలు, కేంద్ర ప్రభుత్వ పాలసీలు లేవని ఆయన అన్నారు. భారతదేశానికే కొత్త అగ్రికల్చర్ పాలసీ కావాలన్నారు. గతంలో జరిగిన నష్టాలకు సహాయం కోసం నివేదికలు పంపితే కేంద్రం నుండి సహాయం రాలేదని, అందుకే ఈసారి కేంద్రానికి నివేదిక పంపాలని అనుకోవట్లేదని సీఎం తెలిపారు. భగవంతుడు తెలంగాణకు ఆర్థిక శక్తి ఇచ్చాడని కాబట్టి మా రైతులను మేమే కాపాడుకుంటామని, 100శాతం మేమే ఆదుకుంటామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మొక్కజొన్నకు అయితే ఎకరానికి రూ.3,333లు, వరి చేలకు రూ. 5,400లు, మామిడి తోటలకు రూ. 7,200లు ఇస్తామని స్కీంలో ఉందన్నారు. ఇది ఏ మూలకు సరిపోదని, కాబట్టి రైతులను తామే ఆదుకుంటామని సీఎం కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత కరెంట్, ఉచిత నీళ్ళు, వాటర్ సెస్, బకాయి రద్దు చేసి రైతులను ఆదుకోవడం వల్ల వ్యవసాయం ఇప్పుడిప్పుడే బాగుపడుతుందన్నారు. ఆ స్థితిని దెబ్బతీయనివ్వకూడదని వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం కానివ్వమని సీఎం అన్నారు. ప్రకృతి వైపరీత్యాలునప్పుడు నిరాశపడొద్దని, ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. నష్టపరిహారం అనేది ప్రపంచంలో ఎవ్వరూ ఇయ్యలేరని, రైతులు మళ్ళీ పుంజుకుని, వ్యవసాయం చేసేందుకు వీలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. అందుకే ఎకరానికి రూ. 10వేలు ప్రకటిస్తున్నానని వెంటనే వీటిని అందజేస్తామని ఆయన అన్నారు. స్థానిక మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి మేరకు కౌలు రైతులను కూడా ఆదుకుంటామన్నారు. ఈ డబ్బును నేరుగా రైతులకు ఇవ్వకుండా ప్రతి రైతులో పాటు కౌలు రైతులను కూడా పిలిపించి ఆదుకునేలా కలెక్టర్‌కు ఆదేశాలిస్తామన్నారు. పంటకు పెట్టుబడి పెట్టింది కౌలు రైతులే కాబట్టి వాళ్ళకు న్యాయం జరిగేలా చూస్తామని, జరిగిన నష్టానికి ఏ మాత్రం చింతించకుండా, రబ్బర్ బంతి తిరిగొచ్చినట్లుగా భవిష్యత్తులో ఉన్నతమైన పంటలను పండించే ఆలోచనతో రైతులు ముందుకు పోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ధైర్యాన్ని వీడొద్దని సీఎం రైతుల్లో భరోసా నింపారు. రాష్ట్రంలో పంట దెబ్బతిన్న 2.28లక్షల ఎకరాలకు రూ. 228కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం కార్యదర్శి స్మితా సబర్వాల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, జోగినపల్లి సంతోష్‌కుమార్, రాష్ట్ర రైతు బంధు సమితి అద్యక్షులు పల్లా రాజశేఖర్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, రాములునాయక్, మెచ్చా నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్ మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురబి, జిల్లా రైతు బంధు సమతి అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, డిప్యూటీ తహాశీల్దార్ టి శ్వేత, ఎండీవో వేణుమాదవ్, ఏవో బాబురావు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బంధం శ్రీనివాసరావు, మండల రైతు కన్వీనర్ వేమూరు ప్రసాదరావు, అధికారులు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం

రావినూతలలో హెలిప్యాడ్ వద్ద సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా మంత్రివర్యులు అజయ్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, విత్తనాభివృద్ధి సంస్థ కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, జిల్లా రైతు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, కొనకల్లు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులను ఆదుకుంటానని హామీ

అకాల వర్షంతో నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించడానికి వచ్చిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, రావినూతల, గార్లపాడు గ్రామాల్లో మొక్కజొన్న పంటను పరిశీలించారు. వీరితో పాటు జిల్లా మంత్రి పువ్వాడఅజయ్‌కుమార్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొణంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంలు వారి వెంట ఉన్నారు. ఈ సందర్బంగా రావినూతల ఎలికాప్టర్ దిగిన సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన జిల్లా మంత్రి పువ్వాడఅజయ్‌కుమార్, రజిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తన విస్తరణ అభివృద్ధి చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి మొక్కజొన్న పంట పరిశీలన తర్వాత రావినూతల గ్రామంలో ఎలికాప్టర్ దగ్గర జరిగిన ప్రెస్‌మీట్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... రాష్ట్రంలో 2,22,258 ఎకరాలు నష్టం జరిగిందని మేజర్‌గా మొక్కజొన్న పంట సుమారు 1,29,476 ఎకరాలు వరి 72,700 ఎకరాలు, మామిడి 8,865ఎకరాలు చిల్ల మిట్లరగా 17,230ఎకరాలు నష్టం జరిగిందని, కేంద్ర ప్రభుత్వంతో సంబందం లేకుండానే భారతదేశ చరిత్రలోనే నిలిచిపోయే విధంగా ఎకరాకు రూ. 10వే9లు నష్టపరిహారం ఇస్తానని రైతులకు వెంటనే ఈ డబ్బులు జమ చేయాలని వారు ప్రకటించారు. రైతుల పక్షాన తెలంగాణ ప్రభుతనం ఉంటుందని, రైతులు ధైర్యంగా ఉండాలని, అదే విధంగా ఈ జిల్లాఓ కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారని సమాచారం తెలుసుకున్న ముఖ్యమంత్రి వారి వారి అకౌంట్లోకి డబ్బులు వేయ్యాలని, పట్టాదారితో సంబంధం లేకుండా ఎవ్వరు అయితే పంట నష్టపోయారో వారికి డబ్బులు జమ చేయాలని కలెక్టర్ విపి గౌతమ్‌కి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పల్ల రాజేశ్వర్‌రెడ్డి, కందాల ఉపేందర్‌రెడ్డి, చంద్రావతి, సండ్ర వెంకట వీరయ్య, తాతా మధు, కూరాకుల నాగభూషనం, బొమ్మర రామ్మూర్తి, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, మరి కొంతమంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతా నా ఇష్టం...

మాత్రం ఉద్యోగం.. హోదా ఉన్నప్పుడే అందినకాడికి దోచుకో... దాచుకో... అంటూ అక్రమ సంపాదన వైపు అడుగులు వేస్తున్నారు. వేయడం కాదండోయ్... పూర్తిగా అందులో కూరుకుపోయారనే చెప్పాలి. ఎందుకంటే తిన్నింటి వాసాలు లెక్కపెట్టే ఇలాంటి అధికారులు ఉన్నంత వరకు ప్రభుత్వ ఆదాయానికి, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువవుతూనే ఉంటుంది. అసలు అధికారం తన చేతిలో ఉంది... ఒక్క సంతకంతో జాతకాలే మారిపో తాయి... అంత పవర్‌ఫుల్ హోదాలో ఉండే అధికారి ఎలాంటి అనుమతి పత్రాలు, అసలు అర్హత పత్రాలు, భూములకు సంబంధించిన కాగితాలు లేకపోయినా దర్జాగా వాటికి రిజిస్ట్రేషన్లు చేస్తూ లక్షల్లో ఆదాయం సంపాదిం చుకుంటున్నారు. ప్రస్తుత మార్కెట్ వాల్యూకి అనుగుణంగా సదరు రిజిస్ట్రేష న్‌కు వచ్చిన భూమిని బట్టి మనోడు రేటు కడతాడు. తాను కోరిన రేటు ఇవ్వకపోతే సంతకం చేయకుండా అలుగుతారంటా... అప్పుడు అక్రమాం ర్కులు మనోడిని బుజ్జగించి... లాలించి... ఆయన అడిగినంత ముట్టజెప్పి సదరు అధికారిని ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఎందుకంటే ఎవరైనా..ఎవరికైనా ఏదో ఒక అకేషన్... పెళ్లి రోజు, పుట్టినరోజు, గృహ ప్రవేశం ఇలా ఏదోఒక సందర్భంలో బహుమతులు, కానుకలు ఇస్తుంటారు... కానీ సదరు సబ్ రిజిస్ట్రార్‌కు మాత్రం 24 గంటలు కానుకలు... ప్రతీ రోజు బహుమతులు నోట్లకట్టల రూపంలో వచ్చి పడుతున్నాయనేది అందరికీ తెలిసిన విషయమే. అయితే అనధికార వెంచర్లు వెలియడానికి, అక్రమ రిజిస్ట్రేషన్లు చేయడమే ప్రధాన కారణమని, అయినా ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయి... వాటిని కాపాడండి బాబోయ్ అని చెప్తున్నారే కానీ... అసలు కబ్జా అయిన భూములు ఎలా రిజి స్ట్రేషన్ అవుతున్నాయి... రిజిస్ట్రేషన్ కాకపోతే ఎవరూ కబ్జాలు చేయరుకదా అని ఎందుకు ఆలోచించడం లేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

– భూమి ఉందా... రిజిస్ట్రేషన్ చేసుకో

మనం ఎక్కువగా పండుగల సమయంలోనే అన్ని రకాల వస్తువులు, నగలు, ఫర్నీచర్, ఫుడ్‌ఐటమ్స్ ఇలా అన్నింటిపై ఆఫర్... ఆఫర్... భారీ డిస్కౌంట్ అంటూ బోర్డులు చూస్తుంటాం... ప్రత్యేకంగా ఫ్లెక్సీలు కూడా వెలుస్తాయి. అయితే కేవలం మనకు భూమి ఉందని చూపిస్తే చాలు అందుకు తగినంత డబ్బులు ఇచ్చుకుంటే రిజిస్ట్రేషన్ తప్పక చేయబడుతుందని కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఒక కొంత పంథాకు తెరలేపింది. ఎందుకంటే భూమి ఉందా.. అయితే రండి రిజిస్ట్రేషన్ చేసుకోండని ఆఫర్‌ను ప్రకటించినట్లు అక్రమార్కులు కబ్జాలు చేసిన భూములను సైతం తమ భూములుగా రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు.

నిబంధనలతో పనేంటి... నేను చెప్పిందే వేదం... నాకు నచ్చినట్లు చేసుకుంటా అంటూ మనోడి తీరు కనిపిస్తోంది. డబ్బులిచ్చుకో... నచ్చినట్టు చేసుకో... ఎవరు ఎక్కువ ఇస్తే వారికే అన్నట్లు ఆఫర్ ప్రకటించినట్లుగా సబ్ రిజిస్ట్రార్ తీరు తారసపడుతోంది. అయితే ప్రభుత్వ నిబంధనలు నీటి మీద రాతలేనా... ముడుపుల మయంగా మారిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోరా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**– సర్వే నంబర్ 1174లో 19 ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్**

జిల్లాలోని అశ్వారావుపేటలో కూడా సదరు అధికారి ఇలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడితే అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి భారీగానే డబ్బులు తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోనికి వచ్చే అశ్వారావుపేట మండలంలోని సర్వే నంబర్ : 1174, 1174/అ/2లో సుమారు 19 ప్లాట్లు అక్రమంగా వెలిశాయి. అయితే ఈ ప్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం డీసీసీపీ అప్రూవల్, కన్వర్షన్ ఖచ్చితంగా ఉండాలి. సదరు వ్యక్తులు వీటి రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వస్తే వారి వద్ద నుంచి భారీగానే ముడుపులు తీసుకొని ఎలాంటి డీసీపీపీ అప్రూవల్, కన్వర్షన్ లేకుండానే రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తోంది. అయితే అశ్వారావుపేటలో 1/70 యాక్టు పరిధిలోకి వచ్చే భూములను సైతం డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేయడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న భూ విషయాలపై రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే సుమారు పది పదిహేను రకాల అర్హత పత్రాలు, అన్ని సరిగా ఉన్నాయా లేవా... పలానా రోజున రండి అని తిప్పించుకునే అధికారులు ఎలాంటి ఆధారాలు లేకపోయినా, అసలు ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఎలా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారంటూ జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఈ విధంగా డీటీసీపీ అప్రూవల్, కన్వర్షన్ లేకఉండా ఉన్నటువంటి వ్యవసాయ భూములను ప్లాట్లుగా విభజించిన వాటిని అధిక మొత్తంలో లంచాలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేస్తున్న సదరు సబ్ రిజిస్ట్రార్‌పై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# నా పయనం పొంగులేటితోనే ...!!

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు తన పయనం పొంగులేటి శ్రీనివాసరెడ్డితోనేనని గురువారం స్థానిక గిరిజన అభ్యుదయ భవనంలో ఏర్పాటు పాత్రికేయుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ నెల 19వ తేదీన జరగాల్సిన పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ సమ్మేళనం అకాల వర్షాల కారణంగా వాయిదా వేయడం జరిగిందని, అట్టి ఆత్మీయ సమ్మేళనం రేపు అనగా శనివారం నాడు జరగనుందని ఇట్టి ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గ వ్యాప్తంగా భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల నుండి భారీ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేశానని, గత సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం పట్టణం నుండే 7 వేల ఓట్లు బీఆర్ఎస్ పార్టీకి లభించాయని, అంత బలోపేతంగా పార్టీని నడిపిస్తే భద్రాచల అభివృద్ధికి సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చకపోవడంతో పార్టీపై ప్రజా వ్యతిరేకత పెరిగిందని అన్నారు. రాక రాక ఏడు సంవత్సరాల సీఎం కాలంలో ఒక్కసారి స్వామి వారి కళ్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించి రామాలయం అబివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తానని నేటికి ఆ హామీ నెరవేరలేదని, అదేవిధంగా మరొక సందర్భంలో రూ.100 కోట్లతో రామాలయ ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తానని, అదే ఆ హామీ గాలి మాట గానే మిగిలిపోయిందని, ఇటీవల వచ్చిన వరదలు సమయంలో రూ.1000 కోట్ల వ్యయంతో ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి వరద బాధితులను, ముంపు పునరావాస కాలనీలను నిర్మిస్తానని చేసిన వాగ్ధానాలలో ఒక్కటి నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి కేసిఆర్ మాటలను నమ్మే పరిస్థితులలో లేరని, ప్రజా వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉందని, ఈ పార్టీలో మనుగడ కష్టమని భావించి ప్రజాధారణ కలిగిన నాయకుడు ఆధ్వర్యంలో పనిచేయాలని నిర్ణయించుకుని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంట నడవడానికి పూర్తిగా సంసిద్ధత అయ్యాయని తెలియజేశారు. శనివారం జరగబోయే పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ సమ్మేళనానికి 10వేల మంది మించి ప్రజలు రాబోతున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా దుమ్ముగూడెం మండల నాయకులు సూరిబాబు మాట్లాడుతూ .. పార్టీ బలోపేతానికి అహర్శిశలు పనిచేసిన వెంకట్రావుకు నేటి నుండి సెక్యూరిటీని తొలగించడం ప్రభుత్వ కక్ష్య సాధింపు చర్యలకు నిదర్శనమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతంలో రాత్రింపగళ్ళు ప్రజా జీవితంలో కాలం గడిపే ప్రజానాయకుడికి అకస్మాత్తుగా సెక్యూరిటీని తొలగించడం తగదని, తక్షణమే పునరాలోచించి ఆయనకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రమాకాంత్,గంగభారతి, రాజీవ్, తెల్లం వెంకట్రావ్, తల్లూరి బ్రహ్మయ్య, రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడ సంఘీభావం

**ఖమ్మం, ప్రభాతవార్త**

సమాజానికి కమ్యూనిస్టులు అవసరమని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. కార్పొరేట్, బీజేపీ మతోన్మాద విధానాలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన జనచైతన్య యాత్రలో భాగంగా ఖమ్మం నగరం గాంధీచౌక్ సెంటర్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో బీఆర్ఎస్ పార్టీ తరపున మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు దేశంలో నియంతృత్వ పాలన కొనసాగుతోందన్నారు. దేశ ప్రజల సంక్షేమాన్ని కోరాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతుందన్నారు. కేవలం మోడీ స్నేహితుడు ఆదాని కోసమే ప్రభుత్వం నడుపుతున్నారా లేక దేశ ప్రజల కోసం ప్రభుత్వం నడుపుతున్నారో అర్థం కావట్లేదని తెలిపారు. అనంతరం తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. మోడీకి దేశాన్ని క్షణం కూడా పరిపాలించే అర్హత లేదన్నారు. ఏటా 2కోట్ల ఉద్యోగాల భర్తీ చొప్పున చూస్తే తొమ్మిదేండ్ల కాలంలో 18 కోట్ల ఉద్యోగాలు రావాల్సి ఉందన్నారు. అలాగైతే దేశంలో నిరుద్యోగ సమస్య ఉండదన్నారు. కానీ మోడీ పాలనలో నిరుద్యోగ రేటు గరిష్ట స్థాయికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య యాత్ర బృంద నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్, ఎం సాయిబాబు, బుర్రి ప్రసాద్, కోట రమేష్, యర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ సాధించిన శోభారాణి



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 23

సింగరేణి మండలం మాదారం డోలమైట్ మైన్స్ టౌన్‌షిప్ నివాసి దొడ్డా శోభారాణి ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్ ప్రదానం చేసారు. ఒయు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొపెసర్ సిపి వర్ధన్ విడుదల చేసిన ప్రకటనలో శోబారాణి డాక్టరేట్ సాధించినట్లు ప్రకటించారు. సమాజంలో వితంతువులు ఎదుర్కోంటున్న సమస్యలు వాటి పరిష్కారాలకు సంబందించి పరిశోధనలు చేసారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, రోడా మేస్త్రీ కాలేజీ ఆర్ సోషల్ వర్క్ రిటైర్డ్ డాక్టర్ ఆనందరాజ్ పర్యవేక్షణలో పరిశోధనలు చేసారని చెప్పారు. మాదారం డోలమైట్ మైన్‌లో జోనల్ పర్సనల్ మేనేజర్‌గా పనిచేస్తున్న చిట్టిరాజు సతీమణి శోభారాణి, పెద్దపల్లి జిల్లా ఓదెలు మండలం కొలనూరుకు చెందిన శోబారాణి అక్కడ పదోతరగతి చదివి, గడ్డిపల్లి సాంఘిక సంక్షేమ వసతిగృహంలో ఇంటర్ పూర్తి చేసారు. కాకతీయ యూనివర్శిటీ హనుమకొండలో డిగ్రీ, పిజి పూర్తి చేసి పార్ట్‌టైం అసిస్టెంటు ప్రొఫెసర్‌గా 7 సంవత్సరాలు పూర్తి చేసారు. శోబారాణికి డాక్టరేట్ రావడం పట్ల డోలమైట్ మైన్స్ అధికారులు విద్యార్థులు ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ నేతల ముందస్తు అరెస్ట్

కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 23

ఖమ్మం జిల్లా సిఎం కెసిఆర్ పర్యటన సందర్బంగా సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులను గురువారం కారేపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు అరెస్టు అయిన వారిలో సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, యూత్ కాంగ్రెస్ వైరా నియోజకవర్గ ఉపాధ్యక్షులు దారావత్ వినోద్‌నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదర టోనీ, గుగులోతు బీముడు నాయక్, జానీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్, చట్టు వీరభద్రం, షబ్బీర్‌పాషా, జైత్రాం తదితరులు ఉన్నారు




# మోటార్ సైకిల్ వాహన దారునికి తీవ్రగాయాలు

టేకులపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ముత్యాలంపాడు స్టేజి సమీపంలో ద్విచక్రవాహనం పై వస్తున్న వాహన దారునికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని ముత్యాలంపాడు గ్రామ పంచాయతీకి చెందిన మాచర్ల గోపాల కృష్ణ (26) కొత్తగూడెం వైపు నుండి ఇల్లందు వైపు మోటార్ సైకిల్ పై వస్తుండగా ముత్యాలంపాడు గ్రామ సమీపం వద్ద గుంపుగా ఉన్న బాట సారులను వేగంగా వచ్చి ఢీ కొని కింద పడి తలకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కొత్తగూడెం వైద్య శాలకు తరలించినట్లు తెలిపారు. వాహన దారుని పరిస్థితి విషమంగా ఉందంటున్నారు.

# నేడు సర్వసభ్య సమావేశం

కల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త

కల్లూరులోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం గం. 2.00ల నుండి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సూపరిండెంట్ శర్మ తెలిపారు. పలు శాఖల అధికారులు తగు సమాచారంతో సమయానుకూలంగా హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. ఎంపిపి రఘు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

# కొదుమూరు అంగన్వాడీలో పోషణా సంబురాలు



చింతకాని, మార్చి 23, ప్రభాతవార్త :

మండల పరిధిలో కొదుమూరు అంగన్వాడీ కేంద్రంలో ఇంటింటా పోషణా సంబురాలను జరుపుకోవడం జరిగిందిన ఏరియా సూపర్‌వైజర్ జ్యోతి గురువారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ... అత్యంత పోషక విలువలు ఉన్నటువంటి తృణ ధాన్యాల ఉపయోగం (మిల్లేట్స్) గురించి గర్భిణీ, బాలింతలకు వివరించారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో జరిగే ఆరోగ్య లక్ష్మీనంమ పథకాన్ని లబ్ధిదారులందరు వినియోగించుకోవాలన్నారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులకు పైన తెలిపిన తృణధాన్యాల ఉపయోగాల గురించి వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కే అచ్చబామ్మ, షేక్ గౌసియా, గర్భిణీ, బాలింతలు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్‌విద్యార్థులకు ఆయుష్‌కిట్‌లు అందచేత



మధిరటౌన్,మార్చి23(ప్రభాతవార్త

ఆయుష్‌విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల ఉన్నతపాఠశాల విద్యార్ధినీలకు గురువారం జ్ఞాపకశక్తికి, ఆరోగ్యపరిరక్షణకై బ్రహ్మీగ్రాన్యూల్ పౌడర్,రాగిలడ్డూలు, పౌష్టికమందులను గొల్లపూడి ఆయుష్‌వైద్యులు డా.కోక్క,మధిర వైద్యుడు వెంకట్‌లాల్ అందచేసారు. విద్యార్థులకు ప్రత్యేకించి బాలికలకు ఋతుక్రమం,ఆరోగ్యపరిరక్షణపై ఆరోగ్యకర అంశాలను వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం స్వప్న, ఉపాధ్యాయులు దెందుకూరు పిహెచ్‌సికి చెందిన లంకా కొండయ్య,ఆయుష్ విభాగానికి చెందినకె.శ్రీనివాస్,క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్‌లు

మధిరటౌన్,మార్చి23(ప్రభాతవార్త

బోనకల్ మండలంలో గురువారం సిఎం కెసిఆర్ పంటలనష్టాన్ని పరిశీలించేందుకు వచ్చిన క్రమంలో ఎటువంటి అసాంఘీక,రాజకీయ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు నియోజకవర్గం పరిధిలోని అన్నిమండలాలల్లో కాంగ్రెస్,బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్‌లు చేసారు. మండల పరిధిలోని, మధిరటౌన్,రూరల్ పిఎస్‌ల పరిధిలో పోలీసులు గురువారం తెల్లవారుజామున్నే పలువురు నాయకులను అదుపులోకి తీసుకుని స్టేషన్లకు తరలించి, మధ్యాహ్నం వదిలివేసారు. ముందస్తు అరెస్ట్‌లతో ప్రతిపక్షాల గొంతునొక్కేదిశగా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపనీయమని నాయకులు పేర్కొనడం గమనార్హం.

# సద్గురుసాయి' పద్యనాటక పుస్తకావిష్కరణ



మధిరటౌన్,మార్చి23(ప్రభాతవార్త

మధిర పట్టణానికి చెందిన రామభక్తసేవ తయ్య కళాపరిషత్‌బాధ్యుడు బాబ్జా స్వీయరచన చేసిన సద్గురుసాయి భక్తిరసపద్యనాటక పుస్తకాన్ని గురువారం పట్టణంలోని సాయిబాబా ఆలయంలో పసుర సంస్థల ఛైర్మన్ పబ్బతిరవికుమార్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మాధవరపు నాగేశ్వరరావు, యలగందుల రాధాకృష్ణమూర్తి, నంబూరు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మంచినీటి బోరుకు మరమ్మత్తులు

కామేపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:

కామేపల్లి హరిజన వాడ అంగన్ వాడి కేంద్రం ఆవరణంలోని మంచినీటి బోరుకు గురువారం మరమ్మత్తు పనులను నిర్వహించారు.బోరు రిపేరుకు గురి కావడంతో అట్టి పనులను బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ నిర్వహించారు.మరమ్మత్తు పనులు నిర్వహించటంతో వేసవిలో అంగన్వాడీ పిల్లలు, కాలనీవాసులు అవస్థలు తొలగిపోయాయి.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, గ్రామస్తులు మార్కపూడి రాంబాబు, మాగంటి బిక్షం, మాగంటి సందీప్, ఏనుటి రాము తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం




కామేపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ 92వ,వర్ధంతి సందర్భంగా గురువారం పీవైఎల్ ,పీడీఎస్‌యు ఆధ్వర్యంలో కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రదర్శనగా వెళ్ళి షాహిద్ భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వి రాకేష్, పీడీఎస్‌యు డివిజన్ సహాయ కార్యదర్శి కరుణ్‌లు పాల్గొని ప్రసంగించారు.వలస పాలకుల దోపిడీ పీడనకు వ్యతిరేకంగా పోరాడుతూ భారతీయ సమాజానికి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఇచ్చి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో నిద్రపోయి 23సంవత్సరాల ప్రాంతంలోనే ఉరికోయ్యలపై ఊయలలూగి చేరసాలను హేళన చేసి అమరత్వం పొందిన వీరులు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవులు నేటి తరానికి స్ఫూర్తి కావాలని, భారతదేశం రాజ్యం కాదని, లౌకిక ప్రజాస్వామ్య రాజ్యమని అనేక మతాలు కులాలు అనే వైవిధ్యం ఉన్న ప్రజలు భిన్నత్వంలో ఏకత్వం యొక్క విధివిధానాలన్నారు.గతంలో ముస్లీం రాజులు దేశాన్ని పాలించిన ఇప్పటికీ లౌకికవాదాన్ని పాటించాలని తెలిపారు.కానీ బీజేపీ, ఆర్ఎస్ఎస్ అప్పుడు సిద్ధాంతంతో హిందూ రాజ్యాంగం మార్చాలని రాజ్యాంగం ఇచ్చిన హక్కులను లేకుండా చేస్తుందని, భగత్‌సింగ్ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని యువతరం వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ మండల ఉపాధ్యక్షులు దాసు, శివ, గణేష్, యశ్వంత్, దినేష్, రవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతల ముందస్తు పోలీసు అరెస్టులు

నేలకొండపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి కేసిఆర్ ఖమ్మం జిల్లా పర్యటనను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి పోలీసులు ఇద్దరు కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్న వారిలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల యువజన కాంగ్రెస్ నాయకుడు యడవల్లి నాగరాజు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 23

సింగరేణి మండలం కొత్తతండా పంచాయతీలో డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద సిమెంటు రోడ్డు పనులను గురువారం సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, కొత్తతండా సర్పంచ్ తేజావత్ మంగమ్మ లాల్‌సింగ్‌లు ప్రారంభించారు. ఎన్ఆర్ఈజిసి కింద రూ. 10లక్షల వ్యయంతో సిసి రోడ్లను ఏర్పాటుచేస్తున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద రహదారులు లేకపోవడంతో వర్షాకాలంలో కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలో కొన్ని మీటర్ల రహదారి మార్గానికి నిదులు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## ఎమ్మెల్యే నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య నిధులతో దుమ్ముగూడెం గ్రామంలోని సీసీ రోడ్డు నిర్మాణ పనులను దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మడి రాజేష్, ఎంపీటీసీ కొర్సా చిలకమ్మ గురువారం ప్రారంభించారు. భద్రాచలం ఎమ్మెల్యే నిధులు రూ.7లక్షలతో ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, వేమనరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, సీపీయం పార్టీ నాయకులు యలమంచి శ్రీనుబాబు, ఎస్కే హుస్సేన్అహ్మద్, బైరెడ్డి సతీష్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్ కమిటీ బృందం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం నాక్ కమిటీ బృందం సందర్శించింది. ఈ కమిటీలో చైర్మన్ ప్రొఫెసర్ శిరీష్ కులకర్ణి, మెంబర్, కోఆర్డినేటర్ డాక్టర్ మువ్వ విజయలక్ష్మి, సభ్యులు డాక్టర్ బెండిక్ ఉన్నారు. కళాశాల పనితీరును ఈ కమిటీ పరిశీలించింది. వివిధ రికార్డులను పరిశీలించింది. తరగతి గదువులను పరిశీలించింది. అధ్యాపకులు విద్యార్థులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భద్రాచలం ప్రభుత్వ పూర్వ విద్యార్థుల సంఘం కళాశాలను అభివృద్ధి చేయాలని కోరుతూ ఈ సందర్భంగా విన్నవించడం జరిగింది. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, పూర్వ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.5వేల ఆర్థిక సహాయం అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని చిన్నబండిరేవు గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఒక కుటుంబానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ చేతులమీదుగా గురువారం ఆ కుటుంబానికి అందించారు. చినబండిరేవు గ్రామానికి చెందిన సుంకరస్వాతి ఇద్దరు పిల్లలు జీవిస్తూ ఆర్థికంగా ఇబ్బంది పడటాన్ని మాజీ ఎంపీ పొంగులేటి దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన స్పందించి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయాలని జడ్పీటీసీ సీతమ్మకు తెలపగా రూ.5వేలను ఆ కుటుంబానికి అందించారు. అలాగే నల్లబెల్లి గ్రామానికి చెందిన కటారి పెద్దిరాజు తన వంతు సహాయంగా రూ.10వేల విలువ కట్టు మిషన్, సామాగ్రిని ఆ గృహిణికి అందించారు.

# కలానికి సంకెళ్ళా...?

**ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నం చేయవద్దు**

**-టీయూడబ్ల్యూ (ఐజేయూ)రాష్ట్ర నాయకులు రమణారెడ్డి**

**-సేవ్ జర్నలిజం డే సందర్భంగా టియూడబ్ల్యూజె ఆధ్వర్యంలో ర్యాలీ**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



సమాజాభివృద్ధిలో జర్నలిస్టులు నాలుగవ స్థంభం లాంటి వారని, అటువంటి జర్నలిస్టులపై దాడులు చేస్తూ ప్రశ్నించే గొంతును నొక్కే ప్రయత్నం చేయడం అమానుషమని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర నాయకులు బీ.వెంకట రమణారెడ్డి అన్నారు. గురువారం సేవ్ జర్నలిజం డే సందర్భంగా టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం నుంచి భగత్‌సింగ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అమరవీరుడు భగత్‌సింగ్ స్ఫూర్తితో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పాత్రికేయులపై దాడులను అడ్డుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం రాష్ట్ర యూనియన్ నాయకులు రమణారెడ్డి భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జర్నలిస్ట్‌లపై నిర్భంధం సరైనది కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పత్రికలు, చానల్‌లు ప్రభుత్వ వైఫల్యం ఎత్తి చూపినప్పుడు వాటిని సరిచేసుకోవాలి కానీ మీడియాపై, జర్నలిస్ట్‌లపై ఆంక్షలు విధించడం, నిర్భందం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. జర్నలిస్ట్‌లకు అండగా టియూడబ్ల్యూజె(ఐజెయూ) ఉంటుందని, నిరంతర పోరాటం చేస్తుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోదూరు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్ కుమార్, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు తోకల నాగేశ్వరావు(ప్రింట్), పోకల శ్రీనివాస్(ఎలక్ట్రానిక్), ప్రధాన కార్యదర్శి శ్రీహరి, శ్రీపాద శ్రీధర్, జక్కిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జ్ఞానేందర్, పిల్లి రాజు, సత్యానంద్, చారుగుళ్ల రమేష్, లక్ష్మి నరసింహారావు(నాయుడు), యర్రంశెట్టి కృష్ణ, దిలీప్‌కుమార్, బాబు, వెంకట్, అన్వేష్‌రెడ్డి, జయరామ్, లక్ష్మీకాంత్, సతీష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో యువత క్రీడలతో పాటు విద్యలో రాణించాలి

**-కొర్సా వెంకటేశ్వర్లు**

**-క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా శ్రీనగర్ కాలనీ టీం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద ఆదివాసీ ఉన్నత ఉద్యోగి కే.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గత 15 రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారం ముగిసాయి. టోర్నమెంట్ ఫైనల్ పోటీల్లో బైరాగులపాడు వర్సెస్ శ్రీనగర్ కాలనీ జట్ల మధ్య పోటాపోటీగా సాగిన క్రికెట్ మ్యాచ్‌లో శ్రీనగర్ కాలనీ గ్రామానికి చెందిన జట్టు గెలుపొందగా టోర్నమెంట్ ప్రథమ బహుమతిని ఆ జట్టు కైవసం చేసుకుంది. ద్వితీయ బహుమతిని బైరాగులపాడు గ్రామానికి చెందిన టీం కైవసం చేసుకుంది. అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో నిర్వహకుడు కే.వీ మాట్లాడుతూ .. ఏజెన్సీలో ఉన్న యువత క్రీడలతో పాటు విద్యలో రాణించాలని అన్నారు. ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు మాట్లాడుతూ .. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించుతాయని వారు తెలిపారు. ప్రథమ స్థానం సంపాదించిన శ్రీనగర్ కాలనీ జట్టుకు రూ.30వేల ప్రైజ్ మనీ, షీల్డ్‌ను వారి చేతులమీదుగా అందించారు. ద్వితీయ స్థానం పొందిన బైరాగులపాడు టీంకు రూ.20వేల ప్రైజ్‌మనీతో పాటు షీల్డ్‌లను అందించారు. ఏటీఏ రాష్ట్ర నాయకుడు జయబాబు, ఏఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, టీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, ఏఎస్పీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు తెల్లం రామకృష్ణ, కొమరం బాలకృష్ణ, ఎంపీటీసీలు తిరుపతిరావు, భీమరాజు, పలువురు ప్రజాప్రతినిదులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం ఎదుట ధర్నాకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు టీఎస్‌పీఎస్‌సీ ఆఫీస్ ముందు తలపెట్టిన ధర్నా కార్యాక్రమానికి బయలుదేరిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, సీనియర్ నాయకులు బలుసు నాగసతీష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, రాంప్రసాద్‌లను గురువారం తెల్లవారు జామునే పోలీసులు వారి గృహాలకు వెళ్లి నిర్భందించి స్టేషన్‌కి తరలించారు. ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్ మాట్లాడుతూ .. భద్రాచల డివిజన్ కాంగ్రెస్ ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తుందని, ఎంతో మంది విద్యార్థుల బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ మాయమాటలతో ఇంటికో ఉద్యోగం ఇస్తానని గద్దెనెక్కి నేడు ఆ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అందకుండా పేపర్ లీకేజీలను సమర్థించే విధంగా మంత్రులు మాట్లాడటం విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని, గతంలో జరిగిన నియామకాలపై కూడా అనేక రకాల అనుమానాలు రేగిందని, ఇచ్చే విధంగా రాష్ట్ర మంత్రుల మాటలు ఉన్నాయని, రాబోవు రోజుల్లో ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు ఈ తెలంగాణ ఆరాష్ట్ర ప్రభుత్వానికి తగిన రీతిలో ఓటు ద్వారా బుది చెబుతారని ఆయన అన్నారు.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి

**-డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు జలాల్ అహ్మద్ పిలుపునిచ్చారు. గురువారం భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ రాజు గురు సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సభను పట్టణంలోని పాత మార్కెట్ సెంటర్‌లో ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యకులు ప్రేమ్‌కుమార్ అధ్యకతన జరిగిన వర్ధంతి సభలో జలాల్ అహ్మద్ మాట్లాడుతూ.. కులాలు, మతాలు లేని భారతదేశాన్ని చూడాలని కలలు కన్నా మహా విప్లవకారుడు భగత్‌సింగ్ రాజు గురు సుఖదేవని అన్నారు. నేడు బిజెపి దేశం మొత్తం ఒకే మతం ఉండాలని ఆశిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రోజురోజుకి పెరిగిపోతున్న మతోన్మాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున యువతన సమీకరంచి ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, పట్టణ అధ్యక్షులు వల్లెపు ప్రేమ్‌కుమార్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్‌బాబు, చేగువేరా బ్లడ్ డోనర్స్ క్లబ్ నాయకులు సింగడాల రామకృష్ణ, పట్టణ డివైఎఫ్ఐ నాయకులు అజయ్‌కుమార్, దుర్గాప్రసాద్, హరీష్, వాసు, పవన్, చింతలపూడి రమేష్, పృధ్వీరాజ్, నాని, చిన్ని తదితరులు పాలొన్నారు.

# జడ్పీటీసీ, సర్పంచ్‌లను ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య



**బోనకల్, మార్చి 23, ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో రావినూతల, గార్లపాడు, రామాపురం గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించేందుకు సీఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో బోనకల్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అర్ధరాత్రి సమయంలో ముందస్తుగా అరెస్టు చేసి మధిర టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బోనకల్ మండలానికి ప్రజా ప్రతనిధిగా ఉన్న జడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు, గోవిందపురం ఎల్ సర్పంచ్ ఉమ్మినేని బాబులను మండలంలో పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్ళకుండా అర్ధరాత్రి సమయంలో అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో బందించడం ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిదులు యొక్క గొంతు నొక్కడం హేయమైన చర్య అని రైతులకు కంటి తుడుపుగా రూ. 10వేలు ప్రకటించి చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఎకరాకు రూ. 50లు పెట్టుబడి పెట్టి ఉన్న రైతులకు రూ. 10వేలు చెల్లించడం వారికి ఏ మూలన సరిపోతాయని తీవ్రంగా మండిపడ్డారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సర్వే చేపట్టి దెబ్బతిన్న పంటలను ప్రతీ రైతుకు రూ. 20 నుంచి రూ. 25వేలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, బోనకల్ జడ్పీటీసీ మోదుగు సుదీర్‌బాబు, డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, కలకోట సొసైటీ అధ్యక్షులు కర్నాటి రామ కోటేశ్వరరావు, బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు శ్రీను, చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంవెట్టి సుబ్బారావు, బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు, మండల నాయకులు తిరుపతిరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు భద్రునాయక్ పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి భీమా యోజన తెలంగాణాలో ప్రవేశపెట్టాలి



బోనకల్, మార్చి 23, ప్రభాతవార్త ః
అకాల వర్షం చేత నష్టపోయిన రైతులను పరామర్శించడానికి మా స్వగ్రామానికి విచ్చేసిని కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బోనకల్ మండలంలోని ఉన్న 6వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని 18గ్రామాలలో సుమారుగా 16,300ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగుచేశారు. అందులో సుమారుగా 13,040 ఎకరాల్లో భారీగా పంట నష్టం వాటిల్లింది. దీని వల్ల 12,క873రైతులు తీవ్ర గోసలు, కష్టాలు పడుతున్నారని, అందులోనూ 5,273 కౌలు రైతులు అధిక పంట వ్యయం కారణంగా ఎక్కువగా నష్టపోయారని కల్లాలలో ఆరవేసిన మిర్చి రైతులకు, మామిడి తోట రైతులకు కూడా భారీగా నష్టం జరిగిందన్నారు. వడగండ్లు ఉరుములతో కురిసిన వర్షం వల్ల పిడుగుపాటుకు అక్కడక్కడ భారీగా పశుసంపదకు కూడా ప్రాణనష్టం వాటిల్లింది. వారందరికి నష్టపరిహారాన్ని చెల్లించాలని భారతీయ జనతా పార్టీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 6 వ్యవసాయ క్లస్టర్లను అంచనా వేసుకుని ఒక్క బోనకల్ మండల ప్రాంతంలో సుమారుగా రూ. 65కోట్ల 20లక్షల నష్టం జరిగిందని అలాగే రాష్ట్రంలో పలు చోట్ల ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కూడా భారీగా పంట నష్టం జరిగిందని రాష్ట్రమంతటా ఉన్న 2603 వ్యవసాయ క్లస్టర్లు సుమారు 11,779కోట్లు పంట నష్టం జరిగిందని, వారందరిని వెంటనే ఆదుకోవాలని, ప్రతి ఎకరాకు రూ. 50వేలు నష్టపరిహారాన్ని చెల్లించాలని భారతీయ జనతా పార్టీ కోరారు. ఇలాంటి ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన మేలు చేస్తుందని, లక్షల మంది రైతులకు ఆదుకోవడానికి అవకాశం ఉందని ఈ విషయాలన్ని పరిగణలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఫసల్ భీమా యోజనను అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ కోరుకొన్నారు.

# రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి బీజేపీ కుట్రలు

### - దేశాన్ని పాలించే అర్హత బీజేపీకి లేదు....- నాగులవంచ జన చైతన్య యాత్రలో పోతినేని, వెంకట్







**చింతకాని, మార్చి 23, ప్రభాతవార్త :**
ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ బీజేపీ పాలన కొనసాగిస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జన చైతన్య యాత్ర రథసారధి పోతునేని సుదర్శన్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నాగులవంచ గుడి సెంటర్‌లో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన జరిగిన సభలో పోతినేని మాట్లాడుతూ... లౌకిక భావాలు వ్యాప్తి కోసం ప్రజలను చైతన్యం చేయటానికి జన చైతన్య యాత్ర జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి దాని స్థానంలో మన స్ఫూర్తిని రాజ్యాంగం తీసుకొచ్చేందుకు కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం అవినీతిపరులకు అరాచక శక్తులకు అండగా ఉంటూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ పేదలపై పెనుబారాలు మోపుతుం దన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదలను లూటీ చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించటానికి కలిసి వచ్చే ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని పోతామన్నారు.

**- కాంగ్రెస్ కంటే బీజేపీ అత్యధిక ప్రమాదం : వెంకట్**

కాంగ్రెస్ పార్టీ కంటే బీజేపి పార్టీ దేశంలో అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రంగం చూసిన దీనస్థితిలోనే ఉందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి 765మంది రైతుల మరణానికి కారనమయ్యేడన్నారు. రాష్ట్రాల హక్కుల్ని బీజేపి హరిస్తుందని ఆరోపించారు. బీజేపిని ఓడించటానికి కమ్యూనిస్టులకు టీఆర్ఎస్ పార్టీ కలిసి రావడం ఎంతో సంతోషంగా ఉన్నారు.

**- 9ఏళ్ళ మోడీ పాలనలతోని ఏ వాగ్దానం అమలుపరచలేదు... పాలడుగు**

9ఏళ్ళ మోడీ పాలల్లో భారతదేశానికి ఎంతో నష్టం జరిగిందని ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని ఆయన ప్రశ్నించారు. కాగితాల పైన ఉండే మోసపూరిత కంపెనీలతో ఆదాయానికి రూ. 17లక్షల కోట్లు దోచిన గాని ఏమాత్రం చర్యలు లేవన్నారు. పరిశ్రమలు విస్తరిస్తూ నూతన పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఉన్న పరిశ్రమలు మూసివేసి కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు.

**- బీజేపీ విధానాలు నష్టదాయకం : హైమవతి**

భారతదేశానికి బీజేపి విధానాలు నష్టదాయకమని సీపీఎం రాష్ట్ర నాయకురాలు భక్తుల హైమావతి అన్నారు. ఆ బిజేపి విధానాలు లౌకిక తత్వం ప్రజాస్వామ్యానికి విఘ్నాతం కలిగిస్తాయని ఆమె తెలిపారు. అందుకే ప్రమాదకర బీజేపి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. బీజేపి ఆడవాళ్ళను స్వేచ్ఛను హరించి అణిచివేయాలని చూస్తుందన్నారు. జన చైతన్య యాత్రకు

టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య ఆధ్వర్యంలో యాత్ర రథసారధి పోతినేని సుదర్శనకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామయ్య, వైసీ ఎంపీపీ గురజాల హన్మంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, పలు గ్రామాల సర్పంచులు టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్రకు సంఘీభావం తెలిపారు. అదే విధంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లికార్జున్ కూచిపూడి రవి, తాళ్ళూరు యాదగిరి కొత్తపల్లి రమేస్, గడ్డం సీతారామయ్య తదితరులు సంఘీభావం తెలిపారు. అనంతరం భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను నాగులవంచ గుడి సెంటర్లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. నాగులవంచ బహిరంగ సభ అనంతరం బారీ మోటార్ సైకిల్ ర్యాలీతో పాతర్లపాడు , రేపల్లెవాడ, చింతకాని, మీదుగా లచ్చగూడెం, కొదుమూరు, అల్లిపురం నుంచి ఖమ్మం కార్పొరేషన్‌లోకి యాత్ర సాగింది.




## ఘనంగా శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు



**ఎర్రుపాలెం, మార్చి 23, ప్రభాతవార్త :**
ఓం నమో వెంకటేశాయ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురంలో నిర్వహించబడుతున్న శ్రీ వసంతి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 2వ రోజు చైత్ర శుద్ధ తదియ గురువారం ఉదయం 8గంటల నుండి అనుస్థానములు, గోపూజ, మండపారాదనలు, అగ్మిన ప్రతిష్టపన కార్యక్రములు, ఉదయం 9:30 నుండి ధ్వజారోహణ నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ ఉచిత అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు ఉప్పల విజయదేవశర్మ, ముఖ్య అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ, అర్చకులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని సీపీఐ వినతి



**బోనకల్, మార్చి 23, ప్రభాతవార్త :**
రైతులకు రూ. లక్ష రుణమాపీ చేయాలని, పోడు రైతులకు వీలైనంత త్వరగా పట్టాలివ్వాలని, వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి మొక్కజొన్నకు రూ. 50వేలు, ఇతర పంటలకు 30వేలు చొప్పున నష్టపరిహారాన్ని అందించాలని., రైతుల కోసం ప్రత్యేక ఫ్యాకేజిని ప్రకటించాలని,వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని, రెండో ఏఎస్ఎం ఈసీ ఏఎస్ఎంలను బేషరతుగా రెగ్యులర్ చేయాలని, జూనియర్ పంచాయితీ సెక్రటరీలకు రెగ్యులర్ పే స్కేల్ ఇవ్వాలని, ప్రకటించబోయే పేస్కేల్ (పీఆర్సీ)లో అందరికి ప్రాధాన్యత ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కరించానలి సీపీఐ రాష్ట్ర కార్యదర్వి కూనంనేని సాంబశివరావు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు గురువారం వినతిపత్రం అందజేశారు.

## పడిపోయిన మొక్కజొన్న ఫొటో ప్రదర్శన పరిశీలన



**బోనకల్, మార్చి 23, ప్రభాతవార్త :**
వ్యవసాయాధికారులు ఏర్పాటు చేసిన పడిపోయిన మొక్కజొన్న ఫోటో ఎగ్జిబీషన్‌ను గురువారం సీఎం కేసీఆర్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌లు పరిశీలించారు.




## ప్రశ్నాపత్రాల లీకేజీ కేసును సీబీఐకి అప్పగించాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మార్చి 23 - ప్రభాతవార్త:*



ప్రశ్నాపత్రాల లీకేజీ కేసును సీబీఐకి అప్పగించాలని, టీఎస్‌పీఎస్సీకి చెందిన వారికే అత్యధిక మార్కులు ఇస్తున్నారని, టీఎస్ పీఎస్సీ చైర్మన్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్రూప్ 1 ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని చేదించేందుకు కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో సీఎం కార్యాలయంతో పాటు టీఎస్‌పీఎస్సీకి చెందిన సభ్యులకు భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన రాష్ట్ర సర్కార్‌కు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదని, గ్రూప్ 1 ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో ఉన్న అనుమానాలను నివృత్తి చేయకుండా సీఎం కేసీఆర్ సహా మంత్రి కేటీఆర్, హరీష్‌రావు వ్యూవహాత్మకంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, శనిగరపు నిరంజన్ కుమార్, కాకటి బాబు, పోలే కనకరాజు, అల్లకొండ శరత్‌లు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఉపవాసాలు పాటించి పరమార్థం తెలుసుకోవాలి : ఉస్మాన్‌ఖాన్

*ములకలపల్లి, మార్చి 23 ప్రభాతవార్త :*



నేటి నుంచి ప్రారంభమైన రంజాన్ నెలలో ప్రతిఒక్కరూ ఉపవాసాలు పాటించి దాని పరమార్థం తెలుసుకోవాలని జామె మసీద్ కమిటీ అధ్యక్షులు, రచయిత ఉస్మాన్‌ఖాన్ సూచించారు. గురువారం ఆయన జగన్నాధపురంలో సమావేశంలో మాట్లాడుతూ సమస్త దుర్వ్యసనాలకు దూరంగా, నైతిక విలువలతో కూడిన జీవితం గడపాలన్నారు. రంజాన్‌లో ఆచరించే ప్రధాన ఆరాధన ఉపవాసమని, దాని ఉద్దేశ్యం మనుషులను పస్తులుంచడం కాదని, ఆకలి బాధను ఎరుక పర్చడం అన్నారు. సమాజంలో కనీసం ఒక్కపూట తిండికి కూడా నోచుకోని వారు ఎందరో ఉన్నారని అలాంటి వారిని గురించి మనం పట్టించుకోవడంలేదన్నారు. వారిని ఏదోరకంగా ఆదుకోవడం చేయాలని గుర్తుచేశారు. సమాజంలో నిస్సహాయుల పట్ల సానుభూతి చూపాలని, ప్రేమ కలిగి ఉండాలని, పేదసాదలను కూడా సంతోషంలో భాగం చేయడానికి ఫిత్రాల రూపంలో ఆర్థికసాయం అందించాలని సూచించారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు చెల్లించాలి

*ములకలపల్లి, మార్చి 23 ప్రభాతవార్త :*

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మండలవ్యాప్తంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు పరిహారం చెల్లించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్షం వల్ల ఇళ్లు దెబ్బతిన్న వారికి కూడా డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ గణపతి, ఎంపీటీసీ విజయ, ఉపసర్పంచ్ వగ్గెల వెంకటేష్, మండల నాయకులు పద్దం లక్ష్మణరావు, బండారు నాగేంద్రబాబు, నకరికంటి నాగేశ్వరరావు, తదితరులున్నారు.

## కొప్పుల కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే తాటి పరామర్శ

*ములకలపల్లి, మార్చి 23 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల రాంబాబు తండ్రి కొప్పుల సత్యం బుధవారం మృతిచెందగా ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు గురువారం పరామర్శించారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పేటేటి నర్సింహారావు, బానోతు బీముడు, కోరంపల్లి చెన్నారావు, గాదెగోని బాబు, అమర్‌సింగ్, గాదెగోని జగదీష్, బొగ్గారపు సత్యనారాయణ, ఇమ్మడి రామకృష్ణ, పాలకుర్తి రవి, సున్నం రాజు, బజ్జూరి కృష్ణయ్య, నాగుల్‌మీరా, వెంకటేష్‌గౌడ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

*ములకలపల్లి, మార్చి 23 ప్రభాతవార్త :*



హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ములకలపల్లిలో సర్ధార్ భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి హమాలీలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మమ్మదీను మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో చిన్నతనంలో ఉరికంభం ముద్దాడిన మహనీయుడు భగత్‌సింగ్ అని, ఆయన అడుగుజాడల్లో నడిచి భగత్‌సింగ్ ఆశయాలకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు నకిరికంటి పుల్లారావు, రాయల శ్రీను, పసిలేటి వెంకటేశ్వర్లు, శెనగపాటి లక్ష్మిపతి, మిర్యాల వెంకన్న, జంగిలి నాగబాబు పాల్గొన్నారు.

## గడప గడపకు హాత్‌సే హాత్ జోడో యాత్ర

*జూలూరుపాడు, మార్చి 23 - ప్రభాతవార్త:*

ఇందిరమ్మ రాజ్యాం మళ్లీ రావాలని కోరుకుంటూ మండల కేంద్రమైన జూలూరుపాడులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండల అద్యక్షుడు బొడ్డు కృష్ణయ్య ఆధ్వర్యంలో గురువారం హాత్ సే హాత్ జోడో యాత్రను నిర్వహించారు. కొమ్ముగూడెం గ్రామంలో టీపీసీసీ సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ పిలుపు మేరకు గడపకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజల కష్టాలు తీరాలంటే మళ్లీ కాంగ్రెస్ రాజ్యంలోనే తీరుతాయని, కాంగ్రెస్ అధికారంలో వస్తే రూ.500 గ్యాస్ బండ, ఒకే విడతలో రూ.2 లక్షల రుణమాఫీ, పోడు పట్టాలు, ధరణి రద్దు, కౌలు రైతుబందు రూ.15 వేలు, పేదలకు ఇండ్లు, పేదలకు అందిసానతమని హామీ ఇస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లకావత్ లచ్చు నాయక్, చాపలమడుగు నరసింహారావు, తాళ్లూరి అచ్చయ్య, మందా బాబు, ఎర్ర బాబు, కట్రం ప్రసాద్, బానోత్ కిషన్, భూక్యా చందర్, బానోత్ లచ్చిరాం, బోడా లక్‌పతి, లకావత్ సూర్య, బాల్యా, గోవిందా పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తలను ఇలా దౌర్జన్యంగా ముందస్తు అరెస్టు చేయడం సరికాదు

*జూలూరుపాడు, మార్చి 23 - ప్రభాతవార్త:*




కాంగ్రెస్ కార్యకర్తలను ఇలా దౌర్జన్యంగా ముందస్తు అరెస్టు చేయడం సరైంది కాదని మాలోత్ మంగీలాల్ నాయక్ అన్నారు. రాష్ట్రాన్ని పాలించడం చేతగాని దద్దమ్మలు ప్రశ్నించే గొంతుకలను ఇలా పోలీసుల చేత దౌర్జన్యంగా అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నిస్తూ పంట పొలాలకు నష్టపరిహారం ప్రకటించడానికి వచ్చే సీఎం కేసీఆర్‌కు అంత భయం ఎందుకు, కాంగ్రెస్ కార్యకర్తలను హౌస్ అరెస్టు చేయడం దేనికని ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్లకు తరలించడం దేనికని, లిక్కర్ స్కాంలు, పేపర్ లీకులపై స్పందించమని ఈప్రభుత్వం ఇలా ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేసి తప్పును కప్పి పుచ్చుకోవడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఏ బ్లాక్ అద్యక్షుడు నున్నా కృష్ణయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంకుడోత్ కిషన్ నాయక్, కొలిపాక వెంకటేశ్వర్లు, కొమ్మినేని రాంబాబు, గుగులోత్ శ్రీనివాసరావు, కొలిపాక శ్రీను, బానోత్ మంగు నాయక్, గుగులోత్ బాలాజీ నాయక్, బదావత్ సామ్యా నాయక్, బానోత్ రాములు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు, యువత ఉద్యమించాలి

*జూలూరుపాడు, మార్చి 23 - ప్రభాతవార్త:*



భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో నేటి యువత, విద్యార్థులు ఉద్యమించాలని, మత విద్వేష ఉనానమద దాడులకు వ్యతిరేకంగా పోరాడుదామని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పగడాల అఖిల్, కార్యదర్శి చాంద్‌పాషాలు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో బరగడ రమేష్, పసుపులేటి పవన్, వంశీ, మధు, సురేష్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

**- ఘనంగా సేవ్ జర్నలిజం డే**

*కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:*




పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పత్రికా రంగ అస్తిత్వాన్ని పరీక్షించాలని పాత్రికేయుల వృత్తి, వేతన భద్రత, హక్కులను పరిరక్షిం చాలని, పాత్రికేయులపై దాడులను అరికట్టాలని కోరుతూ గురువారం దేశవ్యాప్తంగా సేవ్ జర్నలిస్టు డే కార్యక్రమాన్ని చేపట్టాలని ఐజేయూ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే ఐజేయూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వయంగా పాత్రికేయులు పనిచేసి ఎన్నో రచనలు చేసిన అమరవీరుడు సర్దార్ భగత్‌సింగ్, ఆయన సహచరులు అమరులు రాజగురు, సుఖదేవ్ దేశమాత స్వేచ్ఛ కోసం ఆత్మబలిదానం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ సేవ్ జర్నలిజం డే పాటించాలని కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్, దుద్దుకూరి రామారావు, కనుకు వెంకటేశ్వర్లు, ఏర్పుల సుధాకర్‌రావు, యర్ర ఈశ్వర్, దాట్ల రవీందర్, భాస్కర్, గుణ సురేష్, అరుణ్, కోలా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జేబీసీసీఐ 11వ వేతన ఒప్పందంలో 19 శాతం సాధించడం చారిత్రాత్మక ఒప్పందం

కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:




బొగ్గుగని కార్మికుల జేబీసీసీఐ 11వ వేతన ఒప్పందంలో 19 శాతం సాధించడం చారిత్రాత్మక ఒప్పందం అని, వేజ్‌బోర్డు 9వ సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం సత్తుపల్లి జేవీఆర్‌వోసీ, రుద్రంపూర్‌లోనీ సీహెచ్‌పీలో బీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 11వ వేతన కమిటీ 19 శాతం మినిమం గ్యారెంటీ బెనిఫిట్ మెరుగైన వేతన ఒప్పందం సాధించామని, నిరంతరం అవిశ్రాంతమైన కృషి ఫలితంగా కార్మికలు ఆందోళనకు సిద్ధమైన తరుణంలో పెరుగుదల సాధించడం బీఎంఎస్ కృషి ఫలితమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన విద్యుత్, బొగ్గు బకాయిలు రూ.25 వేల కోట్లు సింగరేణి సంస్థకు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంస్థ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీఎంఎస్ కార్మికుల చేత కార్మిక హక్కుల పరిరక్షణ సంస్థ సంరక్షన ధ్యేయంగా పనిచేస్తుందని, బలమైన జాతీయ భావాలు, క్రమశిక్షణ, దేశభక్తి కలిగిన కార్మిక సంఘం బీఎంఎస్‌ను త్వరలో జరగనున్న గుర్తింపు ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగం చందర్, ఇనపనూరి నాగేశ్వరరావు, దొడ్డి నిర్మల, రవీందర్, శ్రావణ్, వినయ్, నాగప్రసాద్, విజయ్‌కుమార్, కొలుగూరి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, కుమారస్వామి, అంకం రాజ్‌కుమార్, మోసం మల్లికార్జున్‌లు పాల్గొన్నారు.

## క్యాన్సర్ గుర్తింపు క్యాంపును సద్వినియోగం చేసుకోండి

**- కరపత్రాలు విడుదల చేసిన డీఆర్‌వో, డీఎంహెచ్‌వోలు**

కొత్తగూడెం, మార్చి 23 - ప్రభాతవార్త:



చేతన ఫౌండేషన్,బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వైద్యుల బృంద సహకారంతో ఈ నెల 25, 26 తేదీల్లో కొత్తగూడెం క్లబ్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ చక్రవర్తి, డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీషలు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో క్యాంపునకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనుమానిత లక్షణాలతో బాధపడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మనాని పుండు, కురుపులు, రొమ్ము, ఏదైనా శరీర భాగాల్లో వాపు రావడం, కణతులు గట్టి పడటం, రోజులు తరబడి అజీర్ణ సమస్య, ఆహారం మింగడం కష్టంగా ఉండటం, జిర్ణాశయం, మలమూత్ర విసర్జన వ్యవస్థలో అకస్మాత్తుగా మార్పులు, మహిళల్లో తెల్లబట్ట రావడం, సకాలంలో బహిష్టు రాకపోవడం లాంటి సమస్యలు ఉంటే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. రూ.కోటి విలువైన మొబైల్ లానయబ్ సహాయంతో అత్యాధునిక పరీక్షలను నిపుణులైన వైద్యులు నిర్వహిస్తారని, మెమోగ్రఫీ, గర్భాశయం స్కానింగ్, పాష్ సీమయర్, ఎక్స్‌రే ఉచితంగా తీయబడుతుందని చెప్పారు. ఈ క్యాంపునకు హాజరయ్యే వారు ముందుగా 9885630479, 9391190522, 9848283201, 9849293823 నంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సేవకుడు, టీవీపీఎస్ వ్యవస్థాపకుడు గుండపనేని సతీష్ పాల్గొన్నారు.

## సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి

కొత్తగూడెం టౌన్, మార్చి 23 - ప్రభాతవార్త:

దేశ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి స్వాతంత్రోద్యమం వైపు నడిపించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ మెడకు ఉరితాళ్లు బిగించి హతమార్చితే మతోన్మాద ముసుగులో స్వేదేశ పాలకులు నేడు ప్రజాస్వామ్యానికి ఉరితాళ్లు బిగించి హత్య చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, డీసీహెచ్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల నర్సయ్య అన్నారు. సర్దార్ భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవ్ 92వ వర్ధంతి సందర్భంగా గురువారం సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాలులర్పించారు. అదే విధంగా రామవరం, 2 ఇంక్లైన్, బాబూక్యాంప్‌లోని భగత్‌సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోడీ పాలన నాటి బ్రిటీష్ తెల్లదొర పాలనను తలపిస్తోందని, అంబానీ, అదానీలాంటి కుబేరులకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతున్నారని అన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్రం వేగంగా అడుగులు వేసూనత ఉద్యోగులను, కార్మికులనున రోడ్డుపాలే చేసే చర్యలకు పూనుకుంటోందని అన్నారు. వై.శ్రీనివాస్‌రెడ్డి, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటిశేషయ్య, కందుల భాస్కర్, రత్నకుమారి, నర్సయ్య, బోయిన విజయ్‌కుమార్, గుత్తుల శ్రీనివాస్, రవికిరణన, రూపేష్, విజయలక్ష్మి, సోమయ్య, పాల్గొన్నారు.



## శ్రీరాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు

పాల్వంచ, మార్చి 23 - ప్రభాతవార్త:



ఈ నెల 30వ తేదీన జరగబోయే శ్రీరామనవమి సీతారముల వారి కల్యాణం మహోత్సవానికి గోటితలంబ్రాలు వొలిచే కార్యక్రమం గురువారం శాస్త్రీరోడ్‌లోని దశావతారములు గల శ్రీ సీతారామలయంలో వేద పండితుల శ్రీగోపాలాచార్యులచే ప్రారంభించారు. 29వ తేదీ వరకు భక్తులు ఇళ్ల దగ్గర కూడా గోటి తలంబ్రాలు కార్యక్రమం చేసి ఆ గోటి తలంబ్రాలను మేళతాళాలతో దేవాలయానికి తసీఉకొని వస్తారని ఆలయ ఈవో రజనీకుమారి, మాజీ ధర్మకర్త చలువాది ప్రకాస్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలువాది రాజ్యలక్ష్మి, చేతిరాల స్రవంతి, చందా శ్రీదేవి, వారణాసి ధనలక్ష్మి, రాయపూడి అశ్విని, రంగా శిరీష, సుంకు హారిక, పాలకుర్తి సుమ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయండి

పాల్వంచ, మార్చి 23 - ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజల్లో మరింత బలోపేతం చేసేలా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 26వ తేదీ నుంచి జరిగే ఈ సమ్మేళనాల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖనయలో పాల్గొనాలని కోరారు. పాండురంగాపురం, ప్రభాత్‌నగర్, మొండికట్ట, యానంబైలు, కిన్నెరసాని, కోడిపుంజుల వాగు, పునుకుల ప్రాంతాల్లో పర్యటించారు. జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, పూసల విశ్వనాథం, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య పాల్గొన్నారు.




## సీఐటీయూలో చేరిన డ్రైవర్లు

కొత్తగూడెం అర్బన్, మార్చి 23 - ప్రభాతవార్త:



సింగరేణి కార్పోరేట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవట్ బస్ డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది సీఐటీయూలో చేరారు. డ్రైవర్స్ అధ్యక్షుడు గిడ్ల శ్యాంకుమార్ సమక్షంలో వారు యూనియన్ తీర్థం పుచ్చుకున్నారు. అన్ని వేళలా కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చినా అన్యాయం జరిగినా, యూనియన్ మీకు అండగా ఉంటుందని అన్నారు.

## అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం : ఎడవల్లి

పాల్వంచ, మార్చి 23 - ప్రభాతవార్త:



అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. సీఎం కేసీఆర్ వస్తే అరెస్టు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాల్వంచలోని తన నివాసంలో గురువారం పోలీసులు ఎడవల్లి కృష్ణను ముందస్తు అరెస్టు చేశారు. ప్రజాస్వామ్య దేశమా అప్రజాస్వామ్య దేశమా అసలు అరెస్టు ఎందుకు చేయడం మేము ఏమైనా విధ్వంసాలకు పాల్పడుతున్నామా, సీఎం కేసీఆర్ రాకను అడ్డుకుంటామని ఏమైనా పత్రిక ప్రకటన ఇచ్చామా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల జీవితాతో చెలగాటం ఆడకపోయి ఉంటే నీవు భయపడే వాడివి కాదని సీఎంను ప్రశ్నించారు.

## కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ

చుంచుపల్లి, మార్చి 23 - ప్రభాతవార్త:



మండలంలోని వెంకటేశ్వరకాలనీ పంచాయతీలో సర్పంచ్ రతన్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ బాదావత్ శాంతి ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, సెక్రటరీ, వార్డు మెంబర్, ఆశాలు, డాక్టర్లు పాల్గొన్నారు.

## పీసా గ్రామసభను విజయవంతం చేయాలి

పాల్వంచ టౌన్, మార్చి 23 - (ప్రభాతవార్త):




ఏజెన్సీ ప్రాంత ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం ప్రత్యేకించి ఏర్పాటు చేసిన చట్టంపీసా గ్రామసభ శుక్రవారం సీతారాంపురం గ్రామ పంచాయతీలో జరగనుంది. ఆదివాసీ సమస్యలపై, అభివృద్ధి కోసం ఈ గ్రామసభలను ఉపయోగించి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని ఈ చట్టం అమలులోకి తెచ్చారు. సీతారాంపురం గ్రామ పంచాయతీలో జరిగే ఈ గ్రామసభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పీసా గ్రామసభ అధ్యక్ష, కార్యదర్శులు కోరారు.

## నేటి కలెక్టరేట్ ఎదుట నిరసన జయప్రదం చేయండి టిపిటిఎఫ్

కరకగూడెం,(ప్రభాతవార్త):

కరకగూడెం మండల కేంద్రంలో టిపిటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయుల వేతనాలు నిబంధనల మేరకు ఒకటోవ తేదీన చెల్లించాలని,పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని,జీపిఎఫ్ లోన్లు కొరకు నెలల తరబడి ఎదురుచూపులు తప్పలేదని,పెండింగ్‌లో ఉన్న అన్నిరకాల బిల్లులకు వెంటనే నిధులు విడదల చేయాలని ఇలా పలు డిమాండ్లతో కూడిన సమస్యలను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ది.24.03.2023న సాయంత్రం 4 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులతో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు,ఉద్యోగులు,ఈ ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోలెబోయిన గంగారాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పూనెం కృష్ణ,కే కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తే..పతనం తప్పదు

### -మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

మణుగూరు క్రైమ్,మార్చి 23 (ప్రభాతవార్త):



జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న అరెస్టు అప్రజాస్వామికమని ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తే..పతనం తప్పదని పినపాక మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి చేసిన వ్యక్తులను వదిలివేసి తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై తెలంగాణ ప్రభుత్వం అక్రమ కేసులతో భయపెట్టడమే కాకుండా వేధింపులకు గురిచేస్తుందని ఆరోపించారు. ఇలాంటి అరాచక ప్రభుత్వాన్ని త్వరలో ప్రజలు బుద్ది చెబుతారన్నారు.

## శోభకృత్ నామ సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో గడపాలి

కొత్తగూడెం, మార్చి 23 - (ప్రభాతవార్త):



తెలుగు సంవత్సరాది శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషా లతో, అష్టైశ్వర్యాలతో తలతూగాలని సింగరేణి జీఎం పర్చేజ్ మల్లెల సుబ్బారావు ఆకాంక్షించారు. పట్టణంలోని భజనమందిర్ ఏరియాలో విద్యాపరిషత్ హాల్‌లో జరిగిన పంచాంగ శ్రవణం, బ్రాహ్మణ సమాఖ్య ముద్రించిన తెలుగు సంవత్సరాది క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని ఆచరిస్తూ భవిష్యత్ తరాలకు వాటిని అందించాలని కోరారు. శ్రీనివాసశర్మ, జానకీరాం, సీఆర్‌పీఎస్ కృష్ణ, డాక్టర్ చంద్రమోహన్, శుభశర్మ, రమణమూర్తిలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యూట్రీషియన్ కిట్‌ల పంపిణీ

### -న్యూట్రీషియన్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### -ఎంపీపీ గుమ్మడి గాంధీ

పినపాక (ప్రభాతవార్త):



విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రీషియన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. ఈ సందర్భంగా ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో మండల పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా ఎంపీపీ గుమ్మడి గాంధీ పాల్గొని మాట్లాడుతూ.. పరీక్షల కాలంలో విద్యార్థులకు ఒత్తిడికి లోనవ్వకుండా ప్రభుత్వం అందజేస్తున్న న్యూట్రిషన్ కిట్స్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సరైన పోషకాహారం తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఏకాగ్రతతో చదువుపై శ్రద్ధ, ఆసక్తి పెరుగుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు తమ ఆహారపు అలవాట్లలో మార్పులు చేర్చుకుంటు ఉండాలని తెలిపారు. విద్యార్థులకు చదువులు పట్ల ఆసక్తి కలిగిస్తూ మానసిక రుగ్మతల బారిన పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ ఔషధ కిట్లను ఉచితంగా అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రాగి లడ్డూలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ అరుణ, ఆయుష్ వైద్య సిబ్బంది గుమ్మగి అరుణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వాసుబాబు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భవాని శంకర్, బెడద సురేందర్, గాండ్ల అశోక్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యావే మందిరాన్ని సందర్శించిన జెడ్పీ చైర్మన్ కోరం

ఇల్లెందు రూరల్, మార్చి 23 - (ప్రభాతవార్త):




ఇల్లెందు మండలంలోని చల్లసముద్రం పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి క్రిస్టియన్ యావే మందిరాన్ని జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య సందర్శించి ప్రార్థనను తిలకించారు. తెలుగువారి ఇంట జరిగే ఉగాది సంబరాన్ని అన్ని భాషలు అన్ని కులస్తులు, అన్ని మతస్తుల ఏకమై ఉన్నటువంటి ఈ భారతదేశంను విశాలమైనదిగా పరిగణించబడింది. అందువల్లే కులమత విభేధాలు లేకుండా మనుషులంతా ఒక్కటే మనిషి అనే కులం అనేది ఆడ మగా అనే దాన్ని మీదనే ప్రాతిపదిక అయి ఉంటుందని, ఎవరు చేసుకునే వారి వృత్తి మీతనే కులంగా పరిగణించబడిందని అన్నారు. భారత రాజ్యాంగం ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చుని అన్నారు. యావే ప్రార్థనా మందిరానిన పాస్టర్‌గా తమ విధులను నిర్వహిస్తున్న పాస్టర్ రామారావు ప్రతీ ఒక్క కుటుంబానికి తనకు ఉన్నటువంటి స్థితిలోనే నిరుపేద కుటుంబాలకు సహాయాన్ని అందిస్తున్నాడని, ఎంతో మంది అనారోగ్యానికి గురైన వారికి సేవలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి చుక్కమ్మ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

పినపాక (ప్రభాతవార్త):



మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమరం వెంకటేశ్వర్లు తల్లి కొమరం లక్ష్మి అనారోగ్యం తో ఇటీవల మరణించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు గురువారం డిసిసి అధ్యక్షులు, భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశాల మేరకు మృతురాలు కుటుంబానికి 25 కేజీల బియ్యం, రూ.2వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరినాకి నవీన్, మండల ఎస్‌సిసెల్ నాయకులు జాడి రాంబాబు, రాంగోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో డస్ట్ నివారణకు చర్యలు తీసుకోవాలి

### -ఐఎన్‌టీయూసీ మణుగూరు బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్

మణుగూరు, (ప్రభాతవార్త, మార్చి 23:

మణుగూరు ఏరియాలోని అన్నిగనుల్లో విపరీతంగా డస్ట్ ఉండడంతో కార్మికులు అనారోగ్యంపాలవుతున్నారని, వెంటనే డస్ట్ నివారణాచర్యలు తీసుకోవాలని ఐఎన్‌టీయూసీ మణుగూరు బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన గురువారం యూనియన్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎంతోకష్టపడి కార్మికులు పనిచేసి నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ సంస్థకు లాభాలు తెచ్చిపెడుతున్నప్పటికీ యాజమాన్యం కార్మికుల ప్రయోజనాలను మర్చిపోతుందన్నారు. ప్రభుత్వ మెప్పుకోసం గుర్తింపు సంఘం, యాజమాన్యం పనిచేస్తున్నాయన్నారు. ఏరియాలో మూడు షిఫ్టులలో విపరీతమైన దుమ్ముధూళి లేస్తుందన్నారు. కనీసం ఏరియాలో వీధిలైట్లు కూడా సరిగా పనిచేయడం లేదని, ఏరియా అధికారులు వెంటనే స్ట్రీట్‌లైట్లు ఏర్పాటుచేయాలన్నారు. ఈ సమావేశంలో టీ.పెదనాగయ్య, శ్రీను, సత్యనారాయణ, ముక్తేశ్వరరావు, రాయలింగు, సురేష్, నారాయణ, ప్రసాద్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదాలపై ప్రయాణికులకు అవగాహన

### -స్పెషల్ డ్రైవ్‌లో అవగాహన కల్పించిన సిఐ రాజగోపాల్

పినపాక (ప్రభాతవార్త):

రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న వాహనదారులు, ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏడూళ్ల బయ్యారం సిఐ బి.రాజగోపాల్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం సమీపంలో డ్రైవర్లకు ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. ఆటోలు, ట్రాక్టర్లు, లారీల డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా వాహనాలు నడేపేటప్పుడు మద్యం సేవించరాదు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనాలలో ప్రయాణించవద్దని సూచించారు. ప్రయాణంలో అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనపడినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా 100కి డయల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అవినీతి రహిత సమాజమే లక్ష్యం

**- జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి నూతన అధ్యక్షులుగా కొరకొప్పు డేవిడ్, జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్ నియామకం**




ఖమ్మం, మార్చి 23 (ప్రభాతవార్త): సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకొని పౌరులను చైతన్యం చేస్తూ అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా పనిచేస్తామని జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కొరకొప్పు డేవిడ్, జిల్లా కన్వీనర్ గుడిసె అనిల్ కుమార్ అన్నారు. గురువారం జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆదేశానుసారం రాష్ట్ర కో ఆర్డినేటర్ కన్నెబోయిన ఉషారాణి నియామక పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డేవిడ్, అనిల్ కుమార్‌లు మాట్లాడుతూ.. సంస్థ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అవినీతిని సమాచార హక్కు చట్టం ద్వారా బయటకు తీసి పౌరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. అదేవిధంగా మాపై నమ్మకం ఉంచి ఈ గురుతర బాధ్యతలను అప్పగించేందుకు అవినీతి రహిత సమాజ నిర్మాణంలో పాలుపంచుకునే విధంగా మా కర్తవ్యాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ సంస్థకు ఎలాంటి అవరోధాలు కలుగకుండా, సంస్థ అభివృద్ధికి తోడ్పడుతూ అన్నివేళలా అందుబాటులో ఉంటూ సంస్థను మరింత ముందుకు కొనసాగిస్తామని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నామన్నారు. నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా, కన్వీనర్‌లుగా నియమించినందుకు గాను జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు, ఉత్తరయ్య ముదిరాజ్, జాతీయ కో ఆర్డినేట్, రాష్ట్ర కన్వీనర్ బండమీది అంజయ్య, రాష్ట్ర కో ఆర్డినేటర్ కన్నెబోయిన ఉషారాణికి, ఖమ్మంజిల్లా మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మికి కృతజ్ఞతలు తెలియజేశారు.




## వెబ్‌సైట్‌లో టెన్త్ హాల్ టికెట్లు

ఖమ్మం విద్యావిభాగం, మార్చి 23 (ప్రభాతవార్త): నేటి నుంచి పదవ తరగతి పరీక్షల హాల్ టికెట్లు హెచ్‌టిటిపిఎస్://బిఎస్‌ఈ.తెలంగాణ.గవుట్.ఇన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 2023 ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

## షహిద్ భగత్‌సింగ్ స్ఫూర్తితో ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడండి : పీడీఎస్‌యూ

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 23 (ప్రభాతవార్త):



భారతదేశ స్వేచ్ఛ, స్వాంతంత్రానికై బ్రిటీష్ పాలనకు వ్యతిరేంగా పోరాడిన విప్లవ వీరులు భగత్‌సింగ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు 92వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఖమ్మంజిల్లా ప్రధాన కార్యదర్శి జి. మస్తాన్ మాట్లాడుతూ..భగత్‌సింగ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు స్ఫూర్తితో ముందుకు నడవాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య తీవ్రతరం అవుతుందన్నారు. ఇటీవల టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వెనకాల అధికార పార్టీకి చెందిన పెద్దలు ఉన్నారని వారిపై చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులకు తగిన న్యాయం చేయాలని, లేకుంటే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు ఆర్.కె. సాగర్, చలపతి, గాంధీ, సర్వేందర్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## రచయిత బుక్కా సత్యనారాయణకు ఘన సన్మానం

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 23 (ప్రభాతవార్త):



ఉగాది పర్వదినం సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నల్లకృష్ణ "స్ఫూర్తిస్వరాలు" పుస్తకాన్ని ఆవిష్కరించిన రచయిత బుక్కా సత్యనారాయణను శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సృజన్ కుమార్, తిరునగిరి పురుషోత్తం, యడవల్లి పురుషోత్తం మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్ష, కార్య దర్శి టి. శ్రీనివాసరావు, శైలజ, నామరవపు కాంతేశ్వరరావు, గాజుల భారతి, శ్రీనివాస్, జహీరుద్దీన్, రెంటాల చిన్న హుస్సేన్, అతిథులు అల్లిక వెంకటేశ్వర్లు, డాక్టర్ మద్ది శ్రీనివాసరెడ్డి, శేషగిరి, సభాధ్యక్షులు సాధనాల, గ్రంథకర్త నల్లకృష్ణ, హర్షిణి దేవలపర్స్ అధినేత అల్లిక,కొత్త శంకర్‌రెడ్డి, శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా సంస్థ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.


## అంబేద్కర్ గ్రామంలో వైద్య శిబిరం

కొత్తగూడెం, మార్చి 23 - (ప్రభాతవార్త): సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో, కొత్తగూడెం ఏరియా జక్కం రమేష్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని అంబేద్కర్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు గురువారం చక్కెర వ్యాధి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు సంబంధించిన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ప్రారం భించారు. ఉచిత మెడికల్ క్యాంపులో సింగరేణి రుద్రంపూర్ డిస్పెన్సరీ డాక్టర్ పరశురాములు, స్టాఫ్ నర్సు సీమా, వారి బృందం వారిచే మెడికల్ క్యాంపుకు హాజరై 110 మందికి చక్కెర వ్యాధి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు సంబంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధుల నుంచి ఎలా కాపాడుకోవాలో సూచనలు, సలహాలుతెలియజేసి వారికి మందులను అందించారు.

## ప్రతిపక్షాలను అంతం చేసే కుట్ర

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

ఖమ్మం (ప్రభాతవార్త :



బిజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలను అణిచివేసే కుట్ర చేస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆరోపించారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపులో భాగంగా గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో గాంధీ చిత్రపటం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ చేయని వ్యాఖ్యలకు బీజేపీ కక్ష పూరితంగా వ్యవహరిస్తూ పరువునష్టం దావా అక్రమ కేసు బనాయించి ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. భారత్ జోడోయాత్రలో రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ప్రజాధరణ చూసి ఓర్వలేకనే బిజెపి ఇలాంటి దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రతిపక్షాలపై దాడులకు ఉసిగొల్పుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్ మాట్లాడుతూ..అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ మాట్లాడే స్వేచ్ఛ హక్కు కల్పించారని మోడీ ప్రతి పక్షాలు విమర్శిస్తే అక్రమ కేసులతో బెదిరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ప్రజాస్వామ్య బద్ధంగా పాలించిన నాయకులే చరిత్రలో మిగులుతారని ఎద్దేవా చేశారు. బిజెపి బెదిరింపులకు కాంగ్రెస్ అధినాయకత్వం బయపడదని, ఖచ్చితంగా కేంద్రంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్‌ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వర్‌రావు, కార్పొరేటర్లు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతి చంద్రం మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు భగత్‌సింగ్ ఎంతో స్ఫూర్తిదాయకం

ఖమ్మం విద్యావిభాగం; మార్చి 23 (ప్రభాతవార్త):



ప్రియదర్శిని మహిళల కళాశాలలో సిటిజన్స్ కలెక్టివ్ ఫర్ ఆల్టర్నేటివ్ భగత్‌సింగ్ యొక్క స్మృతిని విద్యార్థినులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ మాట్లాడుతూ.. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ మొదలగు వారి త్యాగాల గురించి వివరించారు. భగత్‌సింగ్‌కు షాహిత్ అన్న పేరు ఎలా వచ్చిందో విద్యార్థులకు తెలిపారు. రాజ్యాంగ పీఠికలు, చరిత్రలు తెలుసుకోవాల్సిన అవసరం యువతకు ఎంతో వుందని అన్నారు. ప్రొఫెసర్ వై. పార్థసారథి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఆయుధం మన యువతలోనే ఉందని, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాలంటే మన వ్యక్తిత్వాన్ని కూడా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.


## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ జిల్లా చైర్మన్‌గా పప్పుల వేణుగోపాల్ నియామకం

ఖమ్మం, మార్చి 23 (ప్రభాతవార్త):



ఖమ్మంజిల్లా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ జిల్లా చైర్మన్‌గా పప్పుల వేణుగోపాల్‌ను నేషనల్ ప్రెసిడెంట్ అల్లాడి వెంకటేశ్వర్లు నియమించారు. ఈ సందర్భంగా అల్లాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేయాలని, అండగా ఉండి భరోసా కల్పించాలని, నిరంతరం సామాజిక సేవ చేయాలని కోరారు. అనంతరం పప్పుల వేణుగోపాల్ మాట్లాడుతూ.. మానవహక్కులను కాపాడుతూ ప్రజల సమస్యలపై నిబద్ధతతో పనిచేస్తానని, బాధ్యతలు అప్పగించిన నేషనల్ ప్రెసిడెంట్ అల్లాడి వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీరామయణ మహాక్రతువును వైభవోపేతంగా ప్రారంభించిన రుత్వికులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఈనెల 31న జరగనున్న పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక వేడుకకు గురువారం కుండదములతో శ్రీ రామాయణ మహాకృతువును రుత్వికులు వైభవోపేతంగా ప్రారంభించారు. ముందుగా ఉదయం 7 గంటలకు తిరువారాధన, సేవాకాలం, తీర్థ గోష్ఠి, 8,30 గంటలకు శ్రీరామయణ మహాక్రతువు, చతుర్వేదహవనములు, శ్రీ రామయణ హవనము, శ్రీ రామ షడక్షరీ, నారాయణ అష్టాక్షరీ మంత్ర హోమములు, 11 గంటలకు సంక్షేప రామాయణ సామూహిక పారాయణము, 11.30 గంటలకు నిత్య పూర్ణాహుతి, పురోడాశ, ప్రసాద వినియోగం నిర్వహించబడునని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 5.30 నిమిషాలకు శ్రీ విష్ణు సహస్రనామస్తోత్ర సామూహిక పారాయణము 6 గంటలు శ్రీ రామాయణ మహాక్రతుహోమములు, రాత్రి 7 గంటలకు వేదిక వద్ద శ్రీరామయణ ప్రవచనము, రాత్రి 8 గంటలకు నిత్య పూర్ణాహుతి, ఆవధారయల, ప్రసాద వినియోగము నిర్వహించారు. దేవస్థానంలోని ఇష్టియాగశాల వద్ద శ్రీరామాయణ మహా క్రతువులో అంతర్భాగముగా గురువారం హాయగ్రీవేష్టి యాగం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ యాగంలో పాల్గొనుట వలన జ్ఞానసిద్ధికై, సకల విద్యాప్రాప్తి కలుగుతుందని వేద పండితుల తెలియజేశారు.




## మద్యపాన నిషేదంపై ఏకగ్రీవ తీర్మానం

**అమ్మినా,తాగినా జరిమానా ఎంతంటే**

కరకగూడెం,ప్రభాతవార్త:



ఆ ఊరిలో జనం తాగుడుకు బానిసలై సంసారాలు రోడ్డున పడేసుకుంటున్నారు. ఈ మద్యం పీడితులు విరగడ కావాలని గ్రామంలోని కొంతమంది మహిళలు ఒక సంఘంగా ఏర్పడి గ్రామ పెద్దలతో చర్చించి గ్రమస్తులను ఒప్పించి గురువారం సమావేశం ఏర్పాటు చేసుకొని ఏక గ్రీవంగా తీర్మానం చేసుకున్నారు. గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మినా, సేవించినా వారికి 50 వేలరూపాయలు జరిమానా. విదించడం జరుగుతుందని అన్నారు.. ఈ సందర్భంగా సంఘం మహిళలు మాట్లాడుతూ గ్రామంలో మంద్య నిషేదించాలని చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని, మహిళలు తలుచుకుంటే ఏదైనా సాదిస్తారనే మాటలను నిజం చేశారు. గ్రామాల్లో బెల్టు షాపులు పేరుతో విచ్చల విడిగా మద్యం విక్రయిస్తున్నారని. మగవాళ్ల తాగుడుకు బానిసలై బార్య భర్తలమద్య ఘర్షణలు ఎక్కువ కావడంతో ఎలాగైనా ఆ గ్రామంలో మద్యం విక్రయాలు నిషేదించాలని పట్టుపట్టారు. ఇందులో భాగంగానే ఊరిలో మద్యం విక్రయించకూడదనే ఏకగ్రీవ తీర్మానం చేయించారు.

## గాయత్రీదేవి టెంపుల్‌లో చోరీ

మణుగూరు క్రైమ్,మార్చి 23 ప్రభాతవార్త:



మణుగూరు పట్టణంలోని గాయత్రీదేవి టెంపుల్‌లో దొంగలు చోరీ చేశారు. బుధవారం రాత్రి దొంగలు టెంపుల్‌లో హుండీతో పాటు శఠగోపాన్ని ఎత్తుకెళ్లారు. ఆలయ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. టెంపుల్‌లోని సీసీకెమెరా ఫూటేజీల ద్వారా దొంగలను గుర్తించనున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్యూన్ పోస్టుకు రాతపరీక్ష

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 23:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వివిధ విభాగాల్లో పనిచేస్తూ ప్యూన్ పోస్టుకు ఆసక్తి, అర్హత గల అంతర్గత ఉద్యోగులకు గురువారం స్థానిక ఎంవీటీసీ కార్యాలయం నందు రాతపరీక్ష నిర్వహించారు. మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ పరీక్షను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారప్రతినిధి ఎస్.రమేష్, ఎంవీటీసీ మేనేజర్ లక్ష్మణరావు, సింగు శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.



# అమరవీరుడు భగత్‌సింగ్ స్ఫూర్తితో పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

**-మణుగూరులో పీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో ర్యాలీ**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 23:




మణుగూరు పట్టణంలో పీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో గురువారం సేవ్ జర్నలిజండే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత విప్లవసూర్యుడు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సహదేవ్‌ల జ్ఞాపకార్థం స్ఫూర్తి సేవ్ జర్నలిజం డే నిర్వహించడం జరిగిందని యూనియన్ నాయకులు అన్నారు. అమరవీరుల స్ఫూర్తితో పత్రికాస్వేచ్ఛను కాపాడుకోవాలని, పాత్రికేయులపై దాడులను అడ్డుకోవాలని నినదించారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను మేధావివర్గం ఖండించాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పూజారి చందు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిండిగ వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎన్.సతీష్, కుర్మా విజయారావు, సత్యంబాబు, జిన్నె ఉపేందర్, రవికిరణ్, రవి, చారి, ప్రసాద్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్పత్రిలో మరింతమెరుగైన వైద్యసేవలు

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 23:



సింగరేణి ఆస్పత్రి మేనేజ్మెంట్ సిస్టమ్ అవగాహనతో సింగరేణి ఆస్పత్రుల్లో మరింత మెరుగైన వైద్యసేవలు అందజేయనున్నట్లు మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం స్థానిక జీఎం కార్యాలయం కాన్ఫిరెన్స్‌హాలు నందు సింగరేణి ఆస్పత్రి మేనేజ్మెంట్ సిస్టమ్‌పై కార్పోరేట్, ఏరియా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో సింగరేణి ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. సింగరేణి ఆస్పత్రి మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ప్రతి ఉద్యోగి యొక్క ఆరోగ్యాన్ని పూర్తిగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. తొలుత మేనేజ్మెంట్ సిస్టంపై డీజీఎం(ఐటీ) హరిశంకర్ అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, వెంకటరమణ, వెంకట్రావు, ఎస్.రమేష్, డాక్టర్ శేషగిరిరావు, నాగదీపు, జె.శ్రీనివాస్, అబ్దుల్ షబ్బీరుద్దీన్, మధుబాబు, రాజేంద్రప్రసాద్, అవినాష్, రామేశ్వరరావు, మదార్‌సాహెబ్, ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 23:



అమరవీరులు భగత్‌సింగ్ ఉద్యమస్ఫూర్తితో యువత బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మణుగూరు మండల కార్యదర్శి ఎండీ.గౌస్ అన్నారు. ఆయన గురువారం భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా మణుగూరు మండల కేంద్రంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలిచిన్న వయస్సులో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విప్లవవీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జె.అశోక్, వి.కనకరాజు, వెంకన్న, విజయ్, నరేష్, భిక్షమయ్య, వీరయ్య, రామారావు, శివ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమానికి కాంట్రాక్టు కార్మికులు సిద్ధంకావాలి

**- ఐఎఫ్‌టీయూ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 23:




సింగరేణి సంస్థ పరిరక్షణ, కాంట్రాక్టు కార్మికుల క్రమబద్దీకరణ కోసం ఉద్యమాలకు కార్మికులు సిద్ధం కావాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా కొండాపురం సీఎస్‌పీ నందు జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. వచ్చేనెల 2, 3 తేదీల్లో కొత్తగూడెంలో జరగనున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ద్వితీయమహాసభలను విజయవంతం చేయాలన్నారు. సింగరేణి సంస్థ అంతర్గత ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆరెల్లి కృష్ణ, మంగీలాల్, సంజీవరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, వినోద్, సతీష్, అరుణ, పద్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద మౌనదీక్ష

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 23:

రాహుల్‌గాంధీపై సూరత్‌కోర్టు తీర్పుకు నిరసనగా మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గురువారం మణుగూరు గాంధీబొమ్మ సెంటర్లో గాంధీవిగ్రహం వద్ద మౌనదీక్ష నిర్వహించారు. మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు శాంతియుతంగా దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డాక్టర్ చందా సంతోష్‌కుమార్, కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, కృష్ణారెడ్డి, సాంబశివరావు, సత్యనారాయణ, వరలక్ష్మి, కూరపాటి సౌజన్య, ఆవుల సర్వేశ్వరరావు, చలపతి రావు, పాషా, చింటు, మల్లేష్, నాగరాజు, భరత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాల్లో వారానికి రెండు సార్లు మిల్లెట్ భోజనాలు

## - అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం

*లక్ష్మీదేవిపల్లి, మార్చి 23 - ప్రభాతవార్త:*
అంగన్‌వాడీ కేంద్రాల్లో వారానికి రెండు సార్లు మిల్లెట్‌తో భోజనాలు అందిస్తున్నామని, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తప్పనిసరిగా వాటిని తినాలని, అదే విధంగా ప్రజలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నట్లు చాతకొండ సర్పంచ్ బదావత్ అనూష, సీడీపీవో కనకదుర్గలు అన్నారు. పాల్వంచ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని చాతకొండ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీలోని మహిళలు, గర్భిణీలు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులు, తల్లులకు, పొదుపు సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాల స్టాల్‌ను ఏర్పాటు చేసి వాటి వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సునీత, గ్రామ దీపిక జయలక్ష్మీ, గ్రూప్ సభ్యులు,



సూపర్‌వైజర్ వెంకటరమణ, అంగన్‌వాడీ టీచర్ పద్మ, భారతి, రత్నకుమారి, చంద్రకళ, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యశిబిరం విజయవంతం

*-ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గద్దమడుగు గ్రామంలో వైద్యశిబిరం*
*-100 మంది వలస ఆదివాసీలకు వైద్యపరీక్షలు, ఉచిత మందులు పంపిణీ*
*-యువతకు క్రీడాసామాగ్రి పంపిణీ*



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న వలస గొత్తికోయ గ్రామమైన గద్దమడుగు గ్రామంలో సీఆర్‌పీఎఫ్ సివిల్‌యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా ఏ-141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ కే.ఎం.రేవతిఅర్జున్, దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్, సీఆర్‌పీఎఫ్ ఇన్స్‌పెక్టర్ ఆర్.కే.చౌరాసియా పాల్గొని గ్రామస్తులతో సమావేశమయ్యారు. సీఆర్‌పీఎఫ్ సీనియర్ మెడికల్ అధికారి బీ.కల్పన మెడికల్ ఆధ్వర్యంలో



గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న యువతకు వాలీబాల్ స్పోర్ట్స్ కిట్స్ క్యారమ్ బోర్డ్‌లు, చెస్ బోర్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ .. యువత క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని, క్రీడలతో పాటు చదువుల్లో కూడా రాణించాలని, గ్రామస్తులకు ఎటువంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళాలని, పోలీసులు ఎల్లప్పుడూ గ్రామస్తులకు అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది సీ.ఆర్.పీ.ఎఫ్ ఏ-141 బెటాలియన్ సిబ్బంది, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పోషణ పక్షం సంబురాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణపక్షం సంబురాలు మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామంలో గురువారం నిర్వహించారు. పెద్దనల్లిబెల్లి గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద అంగన్‌వాడీ టీచర్లు పలువురు గర్భిణీలు, బాలింతలతో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఒక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. చిరుధాన్యాలను ప్రాచీన కాలంలో తిన్నవారందరూ ఆరోగ్యంగా ఉండేవారని, అంగన్‌వాడీ టీచర్లు అందరూ



గ్రామాలలోని గర్భిణీ, బాలింతలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించాలని, పౌష్టికాహారం తిన్నడం వల్ల కలిగే లాభాలను వివరించి సక్రమంగా చిరుధాన్యాల ఆహారాన్ని తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. ప్రతి గర్భిణీ బాలింతల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుని పోషకాహార లోపం లేకుండా చూడాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో సలోమి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోషక లోపాన్ని నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందిస్తుందని, వీటిని గ్రామాలలో ఉన్న గర్భిణీలు, బాలింతలు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ టీచర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం కాంగ్రెస్ నాయకుల నిర్బంధం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య ఆదేశాలతో టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందు జాగ్రత్త చర్యలుగా దుమ్ముగూడెం పోలీసులు పోలీసు స్టేషన్ వద్ద నిర్బంధించారు.

దుమ్ముగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి సీతారామారావు, వేమనరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు,



తోటమళ్ళ సంగీతరావు, కసుబుద్ది దేవా, తదితర నాయకులను వారి గృహాల వద్దకు వెళ్ళి నిర్బంధించి పోలీసుస్టేషన్‌కు తరలించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ మాటమాటలతో గద్దెనెక్కి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పేపర్ లీకేజీ చేస్తూ విద్యార్థుల జీవితాలను సర్వ నాశనం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు పోరాటానికి సిద్ధమైన కాంగ్రెస్ నాయకులను అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడం అన్యాయమని ఆయన అన్నారు. ఫాం హౌస్ పాలన అంతానికి రోజులు దగ్గర పడ్డాయని ఆయన హెచ్చరించారు.




## నేడు జరిగే నిరసనను విజయవంతం చేయండి



*టేకులపల్లి, ప్రభాతవార్త:*
నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రెజరీ కార్యాలయం ముందు జరిగే నిరసన, ప్రదర్శన కార్యక్రమాను విజయవంతం చేయాలని యుపీఎస్‌సి నాయకులు గురువారం పిలుపు నిచ్చారు ిత మూడు నెలలుగా ఎయిడెడ్ టీచర్లకు వేతనాలు ఇవ్వడం లేదని, సప్లిమెంటరీ వేతనాలు, సెలవు జీతాలు, టీఎస్‌జీఎల్ఐ, జీపిఎఫ్ క్లైములు, పీఆర్సీ బకాయిలు తదితరల బిల్లులని నెలల తరబడి మంజూరు కావడం లేదని, నేడు బిల్లల మంజూరుకు జిల్లా ట్రెజరీ కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని తలపెట్టామన్నారు. అయినప్పటికీ బిల్లుల మంజూరులో పురోగతి లేకుంటే ఈనెల 28న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయిలో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శనను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యుపిఎస్‌సి నాయకులు సిహెచ్ మంగతాయి, నర్సింహారావు, భాస్కర్‌రావు, యం. రమణ, గుగులోత్ హరిలాల్, వాసం భాస్కరరావు, బి. రామరాజు, నందా తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందాం

*టేకులపల్లి,మార్చి23 ప్రభాతవార్త:*





భగత్‌సింగ్ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందామని పివైఎల్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి నోముల భానుచందర్,ఎఐవైఎఫ్ సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గుగులోత్ రాంచందర్ పిలుపు నిచ్చారు.గురువారం బోడ్ ఎక్స్‌రోడ్ సెంటర్‌లో భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతి సందర్భంగా కాగాడాల ప్రదర్శన నిర్వహించారు. అధికార మార్పిడి జరిగి యేళ్ల అవుతున్నా విద్యా,వైద్యం ఉపాధి లేక విద్యార్థులు యువకుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కార్యక్రమంలో గుగులోత్ శ్రీను, వీరభద్రం, రాజు, కమల్, సురేష్, సుభాష్, టి. లక్ష్మణ్, రమేష్, సతీష్, భూక్య హర్ష్యా, నెల్లూరి నాగేశ్వరావు, భూక్య శివ, మంచా, కిరణ్, సమీర్, పండు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన జాతీయ బృందం



*టేకులపల్లి,ప్రభాతవార్త:*
సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జాతీయ నాణ్యత భరోసా ప్రమాణాల బృందం సభ్యులు డాక్టర్ సునిల్‌శర్మ, డాక్టర్ సంగీతలు గురువారం సందర్శించి తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవలు, పాటిస్తున్న నియమ నిబంధనలు జాతీయ నాణ్యత భరోసా ప్రమాణా లకు అనుగుణంగా ఉన్నయా లేవా అని రెండు రోజులు ప్రతి విభాగాన్ని క్షుణంగా పరిశీలించారు. ప్రసవ సమయంలో తీసుకుంటున్న ప్రమాణా లను, క్షయ వ్యాధి, కుష్టు వ్యాధి, బయో వేస్టేజి విధానం లేబరేటరి ఫార్మసి ప్రసూతి విభాగాలను తనిఖీ చేశారు.కార్యక్రమంలో డాక్టర్ బాలాజీనాయక్, డాక్టర్ మణికంఠరెడ్డి, డాక్టర్ చైతన్య, సుందర్ సాగర్, ఎబినైజర్ వేదమణి, సునిత సాజితాబేగం, పబ్లిక్ హెల్త్ నర్సు సత్యవతి, గన్యానాయక్, హరికృష్ణ, శంకర్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ధరణి, హారిక,శైలజ, స్థానిక వైద్యాధికారి కందుల దినేష్, హెల్త్ ఆఫీసర్ సీతమ్మ, వైద్య సిబ్బంది , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌తో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన తుమ్మల



*దమ్మపేట, మార్చి 23 (ప్రభాతవార్త):*
అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గురువారం కరీంనగర్ జిల్లాలో పర్యటించడం జరిగింది. ఈ క్రమంలో కెసిఆర్‌తో కలిసి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పర్యటించి పంటలను పరిశీలించారు.

## గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ మౌన దీక్ష



*అశ్వారావుపేట రూరల్, మార్చి 23 (ప్రభాతవార్త):*
ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు పరువు నష్టం కేసులో ఈరోజు రెండేళ్ళ జైలు శిక్ష వేయడాన్ని నిరసిస్తూ గాంధీబొమ్మ సెంటర్‌లో గల గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మౌన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి మాట్లాడుతూ 2024లో రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారని కుట్రతో మోడీ పన్నిన కుట్రలో భాగమని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, ఉప్పల రాజశేఖర్, ఎస్‌కె బాబ, కొప్పుల శ్రీను, రామకృష్ణ, మహేష్, చంద్రరావు, సత్యనారాయణ, గుమ్మడి శ్రీను, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి

*అశ్వారావుపేట రూరల్, మార్చి 23 (ప్రభాతవార్త):*



మండల పరిధిలోని వినాయకపురం శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు గురువారం దర్శించుకున్నారు. జాతర ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఆలయ ఇఒ, పురోహితులు ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, అంకత మల్లికార్జునరావు, వెంకటస్వామి, పొట్టా రాజులు, కనకం, రామారావు, ముస్తఫా డాక్టర్, సింహాచలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుసాగుచేసిన అన్ని పంటలకు పరిహారం ఇవ్వాలి

*మహబూబాబాద్ రూరల్, మార్చి23, (ప్రభాతవార్త*
ఎండనకా, వాననకా రైతుసాగుచేసిన పంటలకు ప్రభుత్వం వెంటనే ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం చెల్లించాలని మండల వైస్‌ఎంపిపి ఎల్ది మల్లయ్యగౌడ్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు నాగభవానికి రైతులపక్షాన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు పంటలు సాగుచేస్తే తీరా చేతికొచ్చేసమయంలోనే అకాలంగా సంభవించిన వడగాండ్ల వార్షాల తీవ్రతకు పంటనష్టం జరిగిందని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన అన్నదాతలకు అకాల వర్షాల రూపంలో ఆపద సంభవించిందన్నారు. ప్రభుత్వం మొక్కజొన్న పంటకు మాత్రమే సర్వే చేయాలని అధికారులను ఆదేశించడం వలన వరి,మిరప,పసుపు ఇతర వాణిజ్య పంటలు సాగుచేసిన రైతన్నలు ఆందోళన చెందుతున్నారన్నారు. కౌలురైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## దమ్మపేట హైస్కూల్‌లో పోషణ పక్షం కార్యక్రమం



*దమ్మపేట, మార్చి 23 (ప్రభాతవార్త):*
మండల కేంద్రం దమ్మపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఐసిడిఎస్ పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జ్యోతి మిలిట్స్(చిరు ధాన్యాలు) యొక్క



ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా రక్తహీనత మరియు పోషణ లోపం గురించి చర్చించారు. 1098 యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం పిల్లలతో మానవహారంగా ఏర్పడి పోషణ పక్షం యొక్క ప్రతిజ్ఞను చేపించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు శ్రీదేవి, సాలమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు జగదీశ్వరి, శాంతి, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో ప్రయోజనాలు అనేకం



*కామేపల్లి, మార్చి 23 (ప్రభాతవార్త):*
చిరుధాన్యాల వాడకంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, సర్పంచ్ అజ్మీర రామదాస్‌నాయక్, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్‌లు అన్నారు.కామేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడపై అవగాహన,ఎగ్జిబిషన్,ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....చిరుధాన్యాల ఉపయోగాలు, పెరటి తోటల పెంపకం ఆరోగ్యదాయకమన్నారు. 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా పరిగణించడం జరిగిందన్నారు. చిరుధాన్యాలతో వాడకం వలన మంచిపోషకాలు లభిస్తాయన్నారు. పైగా కాల్షియం,ఐరన్ పుష్కలంగా ఉంటాయన్నారు. ప్రతి రోజు భోజనంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు ఉండే విధంగా ప్రతి ఒక్కరు చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ అంతోటి అచ్చయ్య, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వై.జ్ఞానమ్మ, ఏర్పుల నిర్మల, డి.వసంత, ఎస్.సత్యవతి, తల్లులు, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. అదే విధంగా ఆర్వేపురం అంగన్వాడీ కేంద్రంలో కూడా



చిరుధాన్యాలు, పెరటి తోటల పెంపకం, పోషకాహారం, పోషకాలు నష్టపోకుండా ఏలా వంట చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మీ, తల్లులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. తొలుత చేతుల శుభ్రత కార్యక్రమాను నిర్వహించడం జరిగింది.




## మసీదుకమిటీ అధ్యక్షునిగా షేక్ దస్తగీర్ ఏకగ్రీవం



*దమ్మపేట రూరల్ ,మార్చి23 (ప్రభాతవార్త :*
పట్టణకేంద్రంలో ఉన్న మస్‌జీద్ కమిటీ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన షేక్ దస్తగీర్ ఏకగ్రీవంగా నియామకం అయ్యారు. గురువారం నిర్వహించిన కమిటీ ఎన్నికలలో ముస్లీం మతపెద్దల సమక్షంలో, స్థానిక మైనారిటీ యువకుల సహకారంతో ఆయనను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. వీరితోపాటుగా ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ గౌస్, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ ఎండీ వహాబ్,షేక్ మస్తాన్,వలిపాషా,అనీఫ్,గోరే, మహ్మద్ అలీ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మత పెద్దలు నూతన కార్యవర్గసభ్యులకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మండలపల్లి మస్‌జీద్ అధ్యక్షుడు అజీమ్ అతిధులుగా హాజరయ్యారు. అనంతరం నూతనంగా నియామకం కాబడిన అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మైనారిటీలకు ప్రతీకగా ఉన్న మసీద్‌కు అధ్యక్షపదవికి నియమించబడటం చాలా సంతోషంగా ఉందన్నారు. దీనితో బాధ్యత ఎక్కువగా పెరిగిందని, సాధ్యమైనంతవరకు ముస్లీం సోదరసోదరీమణులకు సంక్షేమ కార్యక్రమాలు అందజేయడంలోనూ, మసీదు అభివృద్ధికి తోడ్పాటునందించడంలోనూ కృషి చేస్తానని హామీ ఇస్తున్నామన్నారు. అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం



*దమ్మపేట, మార్చి 23 (ప్రభాతవార్త):*
స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అమరుడైన కామ్రేడ్ సర్దార్ భగత్‌సింగ్ చరిత్రను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలని ఆ రోజుల్లోనే స్వతంత్ర్య పోరాటంలో అతిచిన్న వయసులో ఉరికొయ్యను ముద్దులాడిన వీరుడని భారత దేశ విముక్తి కోసం తన ప్రాణాన్నే పణంగా పెట్టి ఎన్నో ఉద్యమాలు నడిపారని అన్నారు. నూనుగు మీసాలతో పోరాడిన యోధుడు ఒక్క భగత్‌సింగ్ అని ఆయన ఆశయాలను నేటి యువత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్‌కె దస్తగిరి, తంగెళ్ళమూడి శివకృష్ణ, సంకుపాక ధర్మ, జాన్‌బీ, తుపాకుల శాంతి, వెంకట్, నాగార్జున, గాజుబోయిన కృష్ణవేణి, నక్క నాగమణి, బుల్లెమ్మ, వెంకటేశ్వరావు, ఈశ్వరి పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

*మహబూబాబాద్/సీరోలు, మార్చి23, (ప్రభాతవార్త*
స్వాతంత్ర్య పోరాటయోధుడు భగత్‌సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని కొత్తూరు-సి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో భగత్‌సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం, దేశప్రజల స్వేచ్ఛకోసం బ్రిటిష్‌వారిని గడగడలాడించి అతిచిన్నవయసులోనే ఉరికంబం ఎక్కారన్నారు. అలాంటి మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, అమితాబ్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జిల్లా పర్యటన కంటి తుడుపే: బిపి నాయక్



వైరా, మార్చి23,ప్రభాతవార్త:
అకాల వర్షం కారణంగా భారీగా నష్టపోయిన రైతు సోదరులందరికీ నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని యుద్ధప్రాతిపదికన బోనకల్ మండల వనయవసాయ క్లస్టర్స్‌కు రూ.70కోట్ల ఆర్థిక ప్యాకేజీని విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనా పథకాన్ని వెంటనే అమలు చేయాలని వైరా నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ బిపి నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనకల్ మండలంలోని ఉన్న 6 వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని 18 గ్రామాల్లో సుమారుగా 16300 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేయడం జరిగిందన్నారు. అందులో సుమారుగా 13040 ఎకరాల్లో భారీగా పంట నష్టం వాటిల్లిందని అన్నారు. దీనివలన 12873 రైతులు తీవ్ర గోసలు, కష్టాలు పడుతున్నారని, అందులోను 5273 కౌలు రైతులు అధిక పంట వ్యయం కారణంగా ఎక్కువగా నష్టపోయారని అన్నారు. కల్లాల్లో ఆరవేసిన మిర్చి రైతులకు, మామిడి తోట రైతులకు కూడా భారీగా నష్టం జరిగిందన్నారు. వడగండ్ల ఉరుములతో కురిసిన వర్షం వలన పిడుగుపాటుకు అక్కడక్కడ భారీగా పశుసంపదకు కూడా ప్రాణనష్టం వాటిల్లిందని, వారందరికీ నష్టపరిహారం చెల్లించాలని, ఒక్క బోనకల్ మండల ప్రాంతంలో సుమారుగా రూ.65.20కోట్లు భారీగా పంట నష్టం జరిగిందని, రాష్ట్రమంతటా తీసుకుంటే సుమారు రూ.11779కోట్లు పంటనష్టం జరిగిందని తెలియ వస్తుందన్నారు. వెంటనే వారందరిని ఆదుకోవాలని, ప్రతి ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారాన్ని చెల్లించాలని జనతా పార్టీ డిమాండ్ చేసేనత కెసిఆర్ కేంద్ర ప్రభుత్వం మీద అక్కసు వెళ్లగక్కుతూ తన అహంకారాన్ని ప్రదర్శిస్తూ ఎకరాకు రూ.10వేలు నష్టపరిహారం ఇస్తానని చెపనపడం, ప్రభుత్వ దివాలా కోరుతనానికి నిదర్శనమని, రైతులను ఆదుకోలేని ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ జాతీయ రాజకీయాలు చేస్తా అని చెప్పడం నిజంగాహాస్యాస్పదమని బిపి నాయక్ యద్దేవ చేశారు.




### నూతన దంపతులను ఆశీర్వదించిన మదన్‌లాల్



వైరా, మార్చి23,ప్రభాతవార్త:
వైరా మున్సిపాలిటీ 12వ వార్డులో వాసవి కళ్యాణ మండపంలో జరిగిన వీరంశెట్టి సీతారాములు, దుర్గాభవాని దంపతుల కుమారెనత వీరంశెట్టి లక్ష్మీప్రసన్న రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నూతన దంపతులు అయిన లక్ష్మీప్రసన్న, సాయి శ్రీనివాస్‌లను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కిలారి కిరణ్‌కుమార్, దొంతెబోయిన గోపియాదవ్, ముదిగొండ పుల్లయ్య పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి

### -21 పంచాయతీలకు అవార్డులు





కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 23
గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి అందజేస్తున్న సహకారంతో అభివృద్దే లక్ష్యంగా పాలకవర్గాలు పనిచేయాలని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల కిషోర్ అన్నారు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ రాష్ట్ర వికాస్ పురస్కార్‌లో బాగంగా 2021-22 సంవత్సరానికి జాతీయ పంచాయతీ అవార్డులను గురువారం ఎంపిడివో కార్యాలయంలో పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు అందజేసారు. సింగరేణి ఎంపిడివో చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని 21 పంచాయతీలకు ప్రశంసాపత్రంతోపాటు సర్పంచ్‌లు, కార్యదర్శులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పంచాయతీలకు అవార్డులు రావడంతో ఇతర పంచాయతీలు కూడా అభివృధి పనులలో పోటీపడి పనులు నిర్వహించేందుకు సహకరిస్తాయన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలు అవార్డులు సాదించడానికి అర్హత ఉన్నా చేసిన పనులకు సంబందించి ప్రాధాన్యతా క్రమంలో అవార్డులకు ఎంపిక చేస్తారన్నారు. పంచాయతీలలో ప్రధానంగా విద్య, వైద్య, పారిశుద్యం తాగునీటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇటీవల జైత్రాంతండా పంచాయతీలో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం మండలంలోని అన్ని పాఠశాలలకు ఆదర్శంగా నిలిచిందన్నారు 12 మంది విద్యార్దుల సంఖ్యాబలం ఉన్న పాఠశాలలో హెచ్ఎం గ్రామస్తుల సహకారంతో 60 మంది విద్యార్దులను పాఠశాలలో చేర్పించడం అనేది మామూలు విషయం కాదన్నారు. గ్రామస్తులు పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం ఆదర్శంగా నిలుస్తుందన్నారు అవార్డులు సాధించిన పంచాయతీల సర్పంచ్‌లు, పాలకవర్గం వాటికి గుర్తుగా ఒక్కోక్క మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యత చేట్టాలని సూచించారు. ఎంపిడివో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రదానంగా 9 అంశాలను దృష్టిలో ఉంచుకుని పంచాయతీలకు అవార్డులను అందజేసారన్నారు. పేదరిక విముక్తి, ఆరోగ్యం, బాలబాలికల స్నేహపూర్వకమైన, పరిశుభ్రత, పచ్చదనం, స్వయంసమృద్ధి,,సుపరిపాలన, సామాజిక భద్రత,తాగునీరు స్వయం సమృద్ధి అంశాలపై అవార్డులు ఇచ్చినట్లు చెప్పారు 21 పంచాయతీలకు 27 అవార్డులు వచ్చాయని, గిద్దెవారిగూడెం పంచాయతీకి 4 అంశాలలో 4 అవార్డులు సాదించినట్లు చెప్పారు. రాబోయే సంవత్సరంలో మండలంలోని అన్ని పంచాయతీలు ఈ అవార్డులు సాదించాలనే ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఎంపివో రాజారావు, ఎంపిటిసి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు

### నిరుపేద బాలునికి నూతన వస్త్రాలు బహూకరణ



వైరా, మార్చి23,ప్రభాతవార్త:
వైరా మార్కెట్‌యార్డ్ ఎదురుగా డేరాలు వేసుకొని నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడు వెంకటేష్‌కు ఉగాది పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు బహూకరించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని లీలాసుందరయ్యానగర్ నివాసి నరాల అన్నపూర్ణ కుమారుడు నరాల మహేష్‌రెడ్డి జ్ఞాపకార్ధం నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, నరాల అన్నపూర్ణ పాల్గొన్నారు.

## ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు





కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 23
సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ కోటమైసమ్మ ఆలయంలో గురువారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం మంగళతోరణాలతో ప్రారంభం కాగా విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మంటపారాధనలతో పాటు దర్బారుసేవ, నక్షత్రహారుతుల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఇల్లందుకు చెందన రావూస్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రవికుమార్, వారాహి ప్రాజెక్టు లిమిటెడ్ హైదరాబాద్‌కు చెందిన మిరియాల చంద్రమోహన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, ఇవో వేణుగోపాలాచార్యులు, వ్యాపారులు తాటిపల్లి సుబ్బారావు, రమేష్, ఏలూరి మధు, సైఫారాజు, చంద్రశేఖర్, పుల్లూరి సతీష్, ఆనందరావు, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

### పోషణ మాసాన్ని విజయవంతం చేయాలి



వైరా, మార్చి23,ప్రభాతవార్త:
గర్భిణీ స్త్రీలు పౌష్టికాహార లోపంతో రక్తహీనతకు గురవుతున్నారని, గ్రామగ్రామాన పోషణ మాసంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏసిడిపివో కోరారు. గురువారం మండల పరిధిలోని రెబ్బవరం గురుకుల పాఠశాల సమావేశ మందిరంలో పోషణ మాసంపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ మండల ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అందరితో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాలికలకు చిరుధాన్యాలుపై అవగాహన, ఎగ్జిబ్యూషన్, క్విజ్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బీజాన్‌బీ, అంగన్‌వాడీ టీచచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలి



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 23
యువకులు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని కొమ్ముగూడెం సర్పంచ్ కల్తీ భద్రమ్మ అన్నారు. ఉగాది పోలేరమ్మ జాతర సందర్భంగా కొమ్ముగూడెంలో ప్రీమియం లీగ్ పోటీలు గురువారం ముగిసాయి. విజేతలకు బహుమతులు అందజేసారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు రూ. 20, 016 మొదటి బహుమతి, రెండో బహుమతి రూ. 16, 016లు, మూడో బహుమతిగా రూ. 12, 016లు అందజేసారు. ఈ పోటీలలో మొదటి బహుమతి గొందిగూడెం, రెండోబహుమతి పుతానితండా, 3వ బహుమతి కొమ్ముగూడెం, 4వ బహుమతి బర్లగూడెం, 5వ బహుమతి అశోక్‌నగర్ గ్రామాల క్రీడాకారులు గెలుపొందారు ఈ కార్యక్రమంలో కాటేపల్లి కార్తీక్, కల్తీ రాంబ్రహ్మం, అడపా పుల్లారావు, వర్సా చంద్రశేఖర్, వెంకన్న, బండ్ల రాంబాబు, వై రామారావు, కల్తీ లక్ష్మయ్య, కిరణ్, ముక్తి రాంప్రసాద్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం

*- రైతుకు పెట్టుబడి ఎకరాకు రూ. 15 వేలు ఆర్థిక సహాయం..- అధికారంలోకి వచ్చిన నెల దినాల్లోపే రూ. 2 లక్షల రైతు ఋణమాఫీ..*

*కల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త*

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో పాటు రైతు పంటకు గిట్టుబాటు ధర, రైతుకు పెట్టుబడి ఎకరాకు రూ. 15 వేలు ఆర్థిక సహాయం, రూ. 500/-లకే గ్యాస్ సిలిండర్, అధికారంలోకి వచ్చిన నెల దినాల్లోపే రూ. 2 లక్షల రైతు ఋణమాఫీ చేస్తుందని ఏఐసిసి సభ్యులు,





టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. కల్లూరు మండలంలో కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్ర గురువారం 22వ రోజు ఓబులరావు బంజర్, పుల్లయ్య బంజర గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తూ మమేకమై చేయి చేయి కలుపుతూ ప్రతి గడనపు తడుతూ రాహుల్‌గాంధి సందేశ పత్రంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్‌ను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సంభాని మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కిందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇస్తామని, రైతు ఋణమాఫీ చేస్తామని మోసం చేశారన్నారు. అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ప్రభుత్వ అక్రమాలతో నోటిఫికేషన్లు రద్దు చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, ఇకపై మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందన్నారు. వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని తెలియజేస్తూ భవిష్యత్తులో రాబోయేది రైతు రాజ్యమని, ఉత్సాహం నింపారు. బానిసలుగా బతుకుతున్న ప్రజల బతుకులు మారే సమయం ఆసన్నమైందని ప్రజలతో తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, స్టేట్ ఎస్ డిపిటి కన్వీనర్ కొండూరు కిరణ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు



కీసర శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాయపూరు చంద్రశేఖరశర్మ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాళోతు హుస్సేన్ నాయక్, మండల బిసి సెల్ పుల్లారావు, ఎస్సీ సెల్ లింగపోగు కృష్ణ, తోట జనార్ధన్, కృష్ణ నాయక్, కృష్ణ, బొడ్డు కృష్ణ, పోతురాజు నరేంద్ర, మాడిశెట్టి రామారావు, చుక్కా, పెద్దబోయిన వెంకటేశ్వరరావు, శివ, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

*సత్తుపల్లి ప్రభాతవార్త:*

సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేస్తూ జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సత్తుపల్లిలోని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య క్యాంపు కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న సెర్ప్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలన ఉద్యోగుల బాధను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా జీతాలను, సెర్ప్‌లోని ఒక్కో క్యాడర్ ఉద్యోగికి ఏ స్థాయి ప్రభుత్వ ఉద్యోగితో సమానంగా వేతనం చెల్లించాలో ఉత్తర్వులు జారీ చేసి, ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి తెస్తుందని, స్వరాష్ట్రంలో ఒక్కటొక్కటిగా అన్ని సమస్యలను, ఆయా వర్గాల డిమాండ్లను



పరిష్కరిస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఐదు మండలాల ఏపీఎంలు కేవీ సుబ్బారావు, బొమ్మ శ్రీనివాస్, నాగ పుల్లారావు, రామారావు, శ్రీనివాసరావు, డిపిఎంలు డి.శ్రీనివాస్, మారంపూడి ప్రసాద్, రాజ్యలక్ష్మి, సుభద్ర, ప్రసాద్, పి.రామారావు, పి.కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, శ్యామలాదేవి, మన్యం శ్రీను, మోహన్‌రావు, చలమయ్య, ఫాతిమా, అపర్ణ, జనార్ధన్, ఇందిరా, బాబురావు, నిర్మల, సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో యువకుల వీరంగం

*- నవభారత్ వైన్‌షాపులో కూరపాటి వేణుపై దాడి - యువకుడికి తీవ్ర గాయాలు*

*- దాడికి పాల్పడిన వారికి దేహశుద్ధి చేసిన షాపు సిబ్బంది*

*పాల్వంచ క్రైం, - ప్రభాతవార్త:*

మద్యం మత్తులో యువకులు వీరంగం సృష్టించిన సంఘటన పాల్వంచలోని నవభారత్ సెంటర్‌లో చోటు చేసుకుంది. నవభారత్ వైన్‌షాపు వద్ద యువకులు అతిగా మద్యం సేవించి హల్‌చల్ చేశారు. మద్యం మత్తులో ఉన్న జగడం సాయి మరో ఇద్దరు యువకులు కూరపాటి వేణు అనే యువకుడిపై దాడి చేయడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ఇదంతా గమనించిన వైన్‌షాపు సిబ్బంది దాడికి కారకుడైన యువకుడితో పాటు మరో ఇద్దరిని



దేహశుద్ధి చేశారు. ఆటోలో పారిపోతుండగా మార్గం మధ్యలో బైక్‌పై వస్తున్న ఓ వ్యక్తిని ఢీ కొట్టారు. గాయపడిన వాడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రిసెప్షన్ కౌంటర్ వద్ద బీభత్సం సృష్టించి కౌంటర్ అద్దాలు పగులగొట్టి సదరు యువకులు హంగామా చేశారు. కొత్తగూడెంలో గతంలో జరిగిన హత్యకేసులో నింధితుడిగా ఉన్న జగడం సాయి ఇప్పుడు ఈ హల్ చల్ చేశాడు. అయితే ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు.




## ఘనంగా భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి వేడుకలు



*తల్లాడ, మార్చి 23, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 92వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రజాపంథ జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాట్లాడుతూ నేటి యువతీ యువకులు భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్‌లను ఆదర్శంగా తీసుకుని వారి బాటలో ముందుకెళ్ళాలని అదే వారికి ఇచ్చే నిజమైనటు వంటి నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ, పివైఎల్ నాయకులు ఎస్‌కె. మోదిన్సా, ఆనందరావు, పుల్లయ్య, జలీల్, ఏసోబు, జగన్, లక్ష్మయ్య, హుస్సేన్, జాని పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు బ్యాగులు పంపిణి



*తల్లాడ, మార్చి 23, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత, మల్లిఖార్జునరావు దంపతుల కుమారుడు శ్రీరామకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం గ్రామంలోని 8 అంగన్‌వాడీ సెంటర్లలో చదువుకుంటున్న 150 మంది చిన్నారులకు బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హబీబున్నీసా బేగం, ఎంపిటిసి గోవిందు విజయమ్మ, ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, సెక్రటరి వేణు, హెచ్‌ఎంలు రమేష్, సరోజిని, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బిజేపి నాయకుల అరెస్ట్

*తల్లాడ, మార్చి 23, ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి బోనకల్ పర్యటనను పురస్కరించుకుని బిజేపి నాయకుల ముందస్తు అరెస్ట్‌లో భాగంగా గురువారం తల్లాడ పోలీస్‌లు తల్లాడ మండల బిజేపి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వారిలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు, గాద కృష్ణారావు తదితరులున్నారు.

## ఐదుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు

*కల్లూరు, మార్చి 23, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వాచ్యనాయక్ తండాలో 3, హనుమతండా 1,



కొత్త బోడిమెల్లలో 1 మొత్తం ఐదుగురిపై బైండోవర్ కేసులు నమోదైనట్లు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. కాపు సారా కాస్తున్న వారిని గురువారం ఉదయం తహశీల్దార్ ముందు ఎక్సైస్‌శాఖ వారు ప్రవేశపెట్టారు. మరో సారి కాపు సారా కాస్తే లక్ష రూపాయలు జరిమానా లేదా సంవత్సరం జైలు శిక్ష పడుతుందని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సత్తుపల్లి రాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజేపితో దేశ భవిష్యత్తుకు పెనుప్రమాదం



***నేలకొండపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:***

బిజేపి అనుసరిస్తున్న అసమర్ధ విధానాల ఫలితంగా దేశ భవిష్యత్తుకే పెనుప్రమాదం పొంచి ఉందని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి వెల్లడించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న జనచైతన్య బస్సుయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజేపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతోందని, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి, దేవాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 76 వేల కోట్లు నిధులు తగ్గించి, ఎరువుల సబ్సిడీలను ఎత్తివేసి రైతుల పై పెనుభారం మోపిందని ఆయన చెప్పారు. ఉపాధి హామీ పథకంకు నిధులు తగ్గించి నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు. విద్యను కాషాయికరణ చేసేందుకు ప్రయాత్నాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. దేశంలో రాజ్యాంగానికి, మత సామరస్యానికి విరుద్ధంగా మను ధర్మశాస్త్రాన్ని అమలు చేస్తూ అనాగరిక చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలోనే బిజేపి అనుసరిస్తున్న అత్యంత ప్రమాదకర విధానాలను తిప్పి కొట్టేందుకు, ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు గాను సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు టీమ్‌లతో జనచైతన్య బస్సుయాత్రలను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే ఈ నెల 25వ తేదీ ఉదయం 9గంటలకు సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శనరావు సారధ్యంలో జనచైతన్య బస్సుయాత్ర నేలకొండపల్లికి చేరుకుంటుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగసభకు సిపిఎం శ్రేణులు, అభిమానులు, రైతులు, కూలీలు, వ్యవసాయ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల నాయకులు ఏటుకూరి రామా రావు, రచ్చ నర్సింహారావు, కట్టెకోల వెంకన్న, మందడపు మురళీకృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, సిరికొండ ఉమామహేశ్వరి, రాసాల కనకయ్య, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపారావు, బండి రామ్మూర్తి, పెద్దిరాజు నర్సయ్య, ఎరదేశి నర్సింహారావు, భూక్యా వీరునాయక్, రాసాల నవీన్, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

# 41 బాధిత కుటుంబాలకు కందాళ ఆర్థిక సహాయం అందజేత



***నేలకొండపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:***

ఇటీవల వివిద కారణాలతో మృతి చెందిన నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, తిరుమలాపురం తండా, చెరువుమాధారం, రాయగూడెం, అప్పలనర్సింహాపురం, మంగాపురంతండా, నాచేపల్లి, గువ్వలగూడెం, అనాసాగరం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కొరట్లగూడెం, రాజేశ్వరపురం, శంకరగిరితండా, చెన్నారం, మూటాపురం, సుర్దేపల్లి, బోదులబండ గ్రామాలకు చెందిన 41 మృతులకు సంభందించిన బాధిత కుటుంబాలను గురువారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి కందాళ విజయమ్మ పరామర్శించారు. ఒక్కో మృతుల కుటంబానికి రూ.10వేలు చొప్పున ఆమె ఆర్థిక సహయంను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి, రాజారామ్‌పేట పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, పగిడిపత్తి శ్రీను, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపిటిసిమెంబర్‌లు శీలం వెంకటలక్ష్మీ, మంగాపురంతండా గ్రామ సర్పంచ్ భూక్య సుధాకర్, నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడి రాజేష్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్దానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గోలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహారావు, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పై అవగాహనా సదస్సు



***నేలకొండపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:***

ప్రపంచ క్షయ నివారణ దినోత్సవంను పురస్కరించుకుని గురువారం నాచేపల్లి గ్రామం నందు క్షయ వ్యాధి నివారణ పట్ల ప్రజలకు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ అవగాహన సదస్సును నిర్వహించారు. క్షయ వ్యాధి లక్షణాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. ఈ లక్షణాలు ఉన్నవారు నేలకొండపల్లిలోని పిహెచ్‌సి నందు టిబి పరీక్ష చేయించుకుని క్రమం తప్పకుండా సకాలంలో మందులు వాడినట్లయితే క్షయవ్యాధి నివారణ సాధ్యమౌతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందడి రాజేష్ ఎంపిహెచ్‌ఈవోలు వీరన్న, చంద్రశేఖర్, టిబి సూపర్‌వైజర్ దేవయ్య, ల్యాబ్ సూపర్‌వైజర్ మహేష్ , ఏఎన్ఎం నాగమణి, ఆ పాల్గొన్నారు.

## నేడు పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం

***కామేపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:***

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో షేక్ సిలార్ సాహెబ్ తెలిపారు. అన్ని శాఖల పనితీరు ఆధారంగా 27 అవార్డులురావడం జరిగిందన్నారు ఎంపిపి, జడ్‌పిటిసి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇజిఎస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మండల సమైక్య వివోలపై ప్రభుత్వానికి అంత చిన్న చూపు ఎందుకు..?



***ఆళ్లపల్లి ప్రభాతవార్త:***

మండల కేంద్రంలో పనిచేసే వివోలను ప్రభుత్వం చిన్న చూస్తుందని వివోల మండలఅధ్యక్షుడు దొడ్డి రాము అన్నారు. గురువారం వెలుగు కార్యాల యంలో మాట్లాడుతూ వివోలను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, గ్రామస్థాయి నుండి సంఘాలు అభివృద్ధి కోసం ఎంతో పాటు పడుతున్నామన్నారు. సమైక్య అధ్యక్షురాలు జోగబాయమ్మ పానుగంటి మంగకు వినతిపత్రాన్నిఅందజేశారు. ఈకార్యక్రమంలోవివోలు పాల్గొన్నారు.

## యువత భగత్‌సింగ్ జీవితాన్ని స్పూర్తిగా తీసుకోవాలి

**మహబూబాబాద్ రూరల్:** సమాజంలో ప్రతి ఒక్కరు భగత్‌సింగ్ జీవితాన్ని స్పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాద్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం అమనగల్ ( జిల్లాప్రజాపరిషత్ ఉన్నతపాఠశాలలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భగత్‌సింగ్ జీవిత విశేషాలను తెలుసుకోవడానికి జీవితచరిత్రను చదువాలని, అతిచిన్న వయసులోనే దేశవిముక్తి కోసం ప్రాణాలు అర్పించడమే కాకుండా అంతరాలు లేని సమాజాన్ని రూపొందించాలని ఆశించి నిరంతరం పోరాటాలు జరిపిన వ్యక్తి భగత్‌సింగ్ అని కొనియాడారు.




## అర్చకులు మధుసూదనాచార్యులు సన్మానం



***నేలకొండపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:***

రాష్ట్ర ప్రభుత్వం నుంచి 'ఉత్తమ ఉగాది పురస్కారం' అందుకున్న నేలకొండపల్లి లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, ప్రమీల దంపతులను గురువారం స్దానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి106ఏ రీజియన్ ఫైవ్ రీజియన్ చైర్‌పర్సన్ దోసపాటి చంద్రశేఖర్, నేలకొండపల్లి-2 ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, వనిత భక్తరామదాసు క్లబ్ అధ్యక్షురాలు దోసపాటి ఉషారాణి, గ్రేటర్ నేలకొండపల్లి క్లబ్ అధ్యక్షులు కొత్తా శేఖర్, వాసవి క్లబ్స్ రీజియన్ సెక్రటరీ కొత్తా రాణి, కోఆర్డినేటర్ తెల్లాకుల అశోక్, జోన్ చైర్‌పర్సన్స్ కొత్తా కరుణ, తెల్లాకుల జయశ్రీ, కళ్యాణీ, వంగవీటి సావిత్రి, వాసవి క్లబ్ ప్రతినిధులు ఈగ అనీల్‌కుమార్, దోసపాటి నాగేశ్వరరావు, రాయపూడి శ్రీనివాసరావు, అయ్యప్ప శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



***నేలకొండపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:***

అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి గ్రామ సర్పంచ్ మందడి రాజేష్ వెల్లడించారు. గురువారం నాచేపల్లి గ్రామం నందు నేలకొండపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ మణిబాబు, పిఎంఎంవో ప్రవీణ, ఎంపిహెచ్‌ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, ఎంపిటిసి మెంబర్ ఎస్.బాబూరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి నోముల నాగమణి, వైద్య సిబ్బంది రాహేలు, జ్యోతి పాల్గొన్నారు.

## విజయవంతం కోసం సిపిఎం ఇంటింటి ప్రచారం



***నేలకొండపల్లి, మార్చి 23 ప్రభాతవార్త:***

ఈ నెల 25వ తేదీన నేలకొండపల్లి నందు జరుగనున్న బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ స్దానిక పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ ఆధ్వర్యంలో గురువారం సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఎం నాయకులు కూచిపూడి శ్రీదేవి, కూరపాటి అప్పారావు, కేవి చారీ, మన్నె లింగారావు పాల్గొన్నారు.

# కమ్యూనిష్టుల కోటలో గులాబీదళపతి

**-పంటనష్టంపై సిఎంకు వివరిస్తూ కదిలిన 'లింగాల'**

**-'కామ్రేడ్'లను కలుపుని పంటలను పరిశీలించిన సిఎం**

**-రాజకీయంగా చర్చనీయాంశంగా సిఎం పర్యటన**



**మధిర, మార్చి23ప్రభాతవార్త**

కమ్యూనిష్టుల కంచుకోటగా ఉన్న మధిర నియోజకవర్గంలో గులాబీదళపతి పంట నష్టపరిశీలన అంశంలో ఆకస్మికపర్యటన ఆద్యంతం ఆసక్తిగా, రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడలకు మారుపేరుగా ఉన్న సిఎం కెసిఆర్ జిల్లాలో రాజకీయమార్పులకు శ్రీకారం చుట్టేవిధంగా వేస్తున్న అడుగుల్లో బాగంగా రెండోసారి పర్యటించడం, వామపక్షాలనేతలతో వేధికలను పంచుకోవడం ఇందుకు దోహదపడే అంశాలుగా చెప్పవచ్చు. గురువారంఆకాలవర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే దిశగా రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ పంటల క్షేత్రస్థాయి పరిశీలనకు నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండలంలో పర్యటించారు. ఈక్రమంలో మండల పరిధిలోని రావినూతల గ్రామశివారులో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌వద్ద మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపి వద్దిరాజురవిచంద్ర, ఎమ్మెల్యేలు సండ్రవెంకటవీరయ్య, రాములనాయక్‌లతో పాటు జిల్లాపరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్‌లతో పాటు పలువురు స్వాగతం పలికారు. అనంతరం హెలీప్యాడ్ వద్ద నుండి రైతులను కలిసేందుకు గాను కాన్వాయ్‌లో బయలుదేరిన సిఎంను మధిర నియోజకవర్గ ఇంఛార్జ్‌గా జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ ఆయనను అనుసరించారు. సిపిఎం ప్రభావిత గ్రామాలుగా ఉన్న గార్లపాడు, రామాపురం, రావినూతల గ్రామాలకు సంబంధించి రైతులను అప్పటికే సమాయత్తం చేసిన సిపిఎం పార్టీ నాయకత్వం ఆపార్టీ రాష్ట్రకార్యదర్శి తమ్మినేనివీరభద్రం, సిపిఐ జిల్లా కార్యదర్శి కూనంనేనిసాంబశివరావు తో కలిసి రైతుల సమస్యలపై వినతిపత్రాన్ని అందచేసారు. ఒకప్పుడు సిపిఎం పార్టీకి మధిర నియోజకవర్గంలో ముఖ్యనాయకునిగా ఉన్న కమల్‌రాజ్ ప్రస్తుతం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్‌గా, జిల్లా పరిషత్‌చైర్మన్‌గా సిఎంతో కలిసి రైతుల సమస్యలను, పంటనష్టం పరిస్థితులను వివరిస్తూ, సిఎం అడిగిన విషయాలపై సమాధానాలిస్తూ ముందుకుసాగగా, వీరితో పాటు తమ్మినేని ఉండడం రాజకీయంగా వైరివర్గాలుగా విమర్శలు చేసుకున్న పార్టీల నేతలు రాష్ట్రముఖ్యమంత్రితో కలిసి నడవడం ఈప్రాంతంలోని ప్రజలు ఆసక్తిగా తిలకించడం కనిపించింది. వామపక్షపార్టీలకు కేంద్రబింధువుగా ఉన్న మధిర ప్రాంతంలో పంటనష్టంపై అంచనాకుగాను సిఎం పర్యటనను ఖరారుచేసే క్రమంలో కూడా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ద్వారా నియోజకవర్గ ఇంఛార్జ్ లింగాలకమల్‌రాజ్‌ను వివరాలు అడిగి ప్రత్యేకించి బోనకల్‌మండలాన్ని ఎంపికచేసినట్లు తెలిసింది. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో వామపక్షాలతో కలిసి అవగాహనతో ముందుకుసాగేందుకు బిఆర్ఎస్ పార్టీ అధినేతగా సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీమేరకు ఉమ్మడిఖమ్మంజిల్లాపై గురిపెట్టిన సిపిఎం, సిపిఐ పార్టీలు పాలేరు, వైరా, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లో సీట్లనుదక్కించుకుని పోటీకి సిద్ధపడుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇప్పటికే నియోజకవర్గంలో సిపిఎంపార్టీ జనచైతన్యయాత్రను రాష్ట్రంలో కొనసాగిస్తూ మధిర నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈక్రమంలో అనుకోకుండా సిఎం జిల్లాలో ప్రత్యేకించి మధిర నియోజకవర్గంలో ఆకస్మికపర్యటన చేపట్టడం దీనిలో అటు సిపిఐ, సిపిఎం పార్టీల రాష్ట్రకార్యదర్శులు తమ్మినేని, కూనంనేనిలు ఆపార్టీల జిల్లానాయకత్వం పాల్గొనడం, బిఆర్ఎస్ శ్రేణులుకూడా సమన్వయంతో అడుగులేయడం వంటి అంశాలు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు బలంచేకూర్చేదిగా మారిందని చెప్పవచ్చు. రైతుల పంటనష్టపరిహారం విషయంలో కూడా కౌలురైతుల విషయంలో కామ్రేడ్‌లు సూచించిన విధంగానే సిఎం పరిహారం అందరికి, అన్నిపంటలకువర్తింపచేస్తామని హామీ ఇవ్వడం కూడా వామపక్షాల క్రెడిట్‌గా వారు అన్వయించుకున్నప్పటికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా అది బిఆర్ఎస్ ఖాతాలో జమైందనేది సుస్పష్టం. ఈ సారి జరుగనున్న ఎన్నికల్లో జిల్లాలో, మధిరలో గులాబీజెండా ఎగరవేయాలన్న తలంపుతో ఉన్న సిఎం కెసిఆర్ ఆధిశగానే దళితబంధును పైలట్‌ప్రాజెక్టుగా చింతకానిమండలాన్ని ప్రకటించడం, జిల్లాలోని మున్సిపాలిటీలకు ప్రత్యేకనిధులుగా రూ. 90కోట్లను పంచాయితీలకు నిధుల విడుదల, ఐదు మేజర్ పంచాయితీలకు రూ. 10కోట్లచొప్పున నిధుల విడుదలతో పాటు మధిరపై ప్రత్యేక దృష్టితో మంత్రులు పువ్వాడ, కెటిఆర్ సమీక్షిస్తుండడం, ప్రస్తుతం వామపక్షాలతో సయోధ్యతో అడుగులువేయడం ఉమ్మడిజిల్లా రాజకీయాలలో, ఎన్నికల ఫలితాలలో మార్పులకు శ్రీకారం చుట్టేవిగా మారతాయన్న మీమాంశ, అభిప్రాయాలు రాజకీయమేధావులు వ్యక్తంచేయడం గమనార్హం. గురువారం జరిగిన సిఎం పర్యటన ఎన్నికల ప్రచారానికి తొలిఅడుగుగా మారనున్నదని అంచనా. అలాగే మాజీ మంత్రి తుమ్మలనాగేశ్వరరావును కూడా సిఎం బోనకల్‌కు పిలిపించుకుని తిరుగుప్రయాణంలో హెలీక్యాప్టర్‌లో తనతో పాటుగా తీసుకుని వెళ్ళడం కూడా జిల్లా రాజకీయాలలో మార్పుకు సంకేతంగా బిఆర్ఎస్ శ్రేణులు చర్చించుకోవడం గమనార్హం.



## త్వరలోనే తల్లిని బిడ్డను కలుపుతాం

**: సీడీపీవో నిర్మలాజ్యోతి**

**స్పందించిన ఐసీడీఎస్ అధికారులు**

**చంద్రుగొండ, మార్చి 23 – ప్రభాతవార్త:**

అమ్మతనం అమ్మకం... అంటూ వార్తా పత్రికలో గురువారం వచ్చిన శీర్షికకు ఐసీడీఎస్ అధికారులు స్పందించారు. గురువారం ఉదయం దామచర్ల గ్రామం చెరువుకట్టపై నాగేష్ నివసిస్తున్న పాక వద్దకు సీడీపీవోనిర్మలాజ్యోతి, సూపర్‌వైజర్ రాణి, అంగన్‌వాడీ టీచర్లు వెళ్లారు. అప్పటికే కాళీ చేసి వారు వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త తో సీడీపీవో మాట్లాడుతూ... జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాపను విక్రయించినట్లు రుజువు అయితే నగేష్‌తో పాటు వారికి సహకరించిన వారిపై కూడా కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సహకారంతో త్వరలోనే తల్లిని పాపను కలుపుతామన్నారు. నగేష్ కుటుంబానికి డబ్బులు ఆశ చూపిన అధికార పార్టీ నాయకుడిని సైతం ఖచినచతంగా కటకటాల పాలు చేస్తామన్నారు. నేటి నుంచి అంగన్‌వాడీ టీచర్లతో మండలంలో అన్ని గ్రామాల్లో నుంచి చినన పిల్లల వివరాలు సేకరించి అనుమానం వచ్చిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఏది ఏమైనా మరో 24 గంటల్లోనే అమ్మకానికి గురైన పాపను అమ్మ వద్దకు చేరుస్తామని సీపీడీవో తెలిపారు. చూడాలా మరి అధికారుల పని తీరు.

## రేగా కాంతారావుకు స్వల్ప అస్వస్థత

**విశ్రాంతి తీసుకుంటున్న రేగా**

**కరకగూడెం, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు రేగా కాంతారావు గత రెండు మూడు రోజులుగా దగ్గు, జలుబు అనారోగ్య కారణంతో కరకగూడెం లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. కావున తనను కలవడానికి వచ్చే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతి నిధులు, ప్రజలు ఎవరు రావద్దని సూచించారు. ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా కోరుతున్నారు.

## వార్త పాత్రికేయుడు వెంకన్నను పరామర్శించిన జడ్పీటీసీ శ్రీలత

**సారపాక ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండలంలోని సారపాక గాంధీనగర్‌లో గల వార్త పత్రిక పాత్రికేయులు అజ్మీర వెంకన్న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని తెలుసుకున్న బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత గురువారం వారి నివాసనికి వెళ్లి వారిని పరామర్శించారు. వెంకన్న యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ, బిట్ర సాయిబాబు, భూక్యా కృష్ణ, జీనుగు దాసు, లావాడే భద్రు, ములకలపల్లి నాగరాజు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇంటి పట్టాలు జారీ చేస్తాం

**- జీవో 28పై స్పష్టత ఇచ్చిన ఎమ్మెల్యే, కలెక్టర్**

**- ఏప్రిల్ 1 నుంచి జూన్ 30వ తేదీ వరకు ధరఖాస్తులకు అవకాశం**

**- విలేఖరులసమావేశంలో ఎమ్మెల్యే వనమా , కలెక్టర్ అనుదీప్**



**కొత్తగూడెం, మార్చి 23 – ప్రభాతవార్తం**

అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇంటి పట్టాలు జారీ చేస్తామని కొత్తగూడె ంనియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలో జీవో 28పై సింగరేణి సంస్థ ప్రభుత్వానికి అప్పగించిన భూములకు ఇళ్ల స్థలాల పట్టాలు జారీ ప్రక్రియపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2019, 2022 సంవత్సరాల్లో రెండు దఫాలుగా జీవో 76 ప్రకారం సింగరేణి సంస్థ ప్రభుత్వానికి అప్పగించిన భూముల్లో నివాసాలు, వ్యాపార సముదాయాలు నిర్మించుకున్న వారికి క్రమబదీనదకరణ పట్టాలు జారీ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. జూన్ 2, 2014 సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకొని అంతకుముందు ఇళ్లు, వ్యాపార సముదాయాలు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరణ పట్టాలు జారీ చేశామని, వివిధ కారణాల వల్ల వాటిలో కొన్ని ధరఖాస్తులు తిరస్కరణకు గురికాగా అట్టి వారికి కూడా ఇంటి పట్టాలు జారీ చేయాలని, 2014 తరువాత ఇళ్లు నిర్మించుకున్న వారికి పట్టాలు జారీ చేసేందుకు అవకాశం కల్పించాలని సీఎం కేసీఆర్‌ను కోరగా, ఈ నెల 17వ తేదీన ప్రత్యేకంగా ప్రభుత్వం జీవో నంబర్ 28ని విడుదల చేసిందని అన్నారు. ఈ జీవో ప్రకారం జూన్ 2, 2014 నుంచి జూన్ 2, 2020 మధ్య లో ఇళ్లు నిర్మించుకున్న వారికి కూడా క్రమబదీక్దకరణ పట్టాలు జారీ చేసేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఏప్రిల్ 1 నుంచి ఆన్‌లైన్ ద్వారా మీ సేవా కేంద్రాల్లో ధరఖాస్తు చేయడానికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. మూడు నెలల పాటు అనగా జూన్ 30వ తేదీ వరకు ధరఖాస్తు చేయడానికి అవకాశం ఉందని, క్రమబద్ధీకరణకు ఇదే చివరి అవకాశమని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జీవో నంబర్ 76 ప్రకారం రెండు దశల్లో కొత్తగూడెంలో 8585 మంది, ఇల్లెందులో 4666, చుంచుపల్లిలో 3, లక్ష్మీదేవిపల్లిలో 2, దమ్మపేటలో ఒక ధరఖాస్తు మొత్తం 13257 ధరఖాస్తులు చేసుకోగా విచారణ నిర్వహించిన అనంతరం కొత్తగూడెంలో 5336, ఇల్లెందులో 2507 మంది మొత్తం 7843 మంది అర్హులను ఎంపిక చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన జీవో ప్రకారం అర్హులందరూ ధరఖాస్తు చేసుకోవాలని, జూన్ 2, 2014 తదుపరి జూన్ 2020లోపు ఇళ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం క్రమబదీనదకరణ పట్టాలు జారీ చేసేందుకు మూడు నెలల పాటు అవకాశం కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, తహసీల్దార్ శర్మ, కృష్ణవేణిలు పాల్గొన్నారు.